# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | ఆదివారం, 17 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 252 | పేజీలు 08 | వెల : 6/-


## ఈడీ కస్టడీకి కవిత



- ఏడు రోజులపాటు కస్టడీకి అప్పగించిన ఢిల్లీ అవెన్యూ కోర్టు
- 23న మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి కోర్టులో హాజరుపర్చాలని ఆదేశాలు
- సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగా అరెస్టు చట్టవిరుద్ధమన్న కవిత లాయర్లు
- నిబంధనల మేరకే అదుపులోకి తీసుకున్నామన్న ఈడీ
- కుంభకోణంలో ఆమె పాత్రపై ఆధారాలు ఉన్నాయని వివరణ
- కవిత భర్త అనిల్, ముగ్గురు వ్యక్తిగత సిబ్బందికి ఈడీ నోటీసులు!
- సోమవారం ఢిల్లీలో విచారణకు రావాలని సూచన


న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ ప్రత్యేక కోర్టు ఏడు రోజుల ఈడీ కస్టడీకి అప్పగించింది. తిరిగి ఈ నెల 23న మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి కోర్టులో హాజరుపర్చాలని ఈడీ అధికారులను ఆదేశించింది. ఈడీ కవితను శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లో అరెస్టు చేసి, ఢిల్లీకి తరలించిన విషయం తెలిసిందే. శనివారం ఉదయం ఇద్దరు వైద్యులను ఈడీ కార్యాలయానికి పిలిపించి వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం ఉదయం 11.30 సమయంలో ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు ముందు హాజరుపర్చారు. మద్యం స్కాం కేసుకు సంబంధించి కవిత నుంచి కీలక అంశాలు రాబట్టాల్సి ఉందని, ఆమెను 10 రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఇరుపక్షాల న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు.

### అరెస్టు అక్రమం: కవిత తరఫు న్యాయవాది

కవిత అరెస్టు అక్రమమని ఆమె తరఫున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి కోర్టుకు చెప్పారు. శుక్రవారం కవితను అరెస్టు చేసిన ఈడీ అధికారులు.. ఆమెను కలిసేందుకు తమకు అనుమతివ్వలేదని, విచారణకు ముందు ఆమెతో మాట్లాడేందుకు ఐదు నిమిషాలు సమయం ఇవ్వాలని కోరారు. ఈ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి జస్టిస్ నాగ్‌పాల్.. కవితతో మాట్లాడేందుకు అనుమతించారు. కాసేపటి తర్వాత మిగతా 8లో..

# సార్వత్రిక సైరన్

- దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో ఎన్నికలు.. షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ
- ఏప్రిల్ 19న తొలిదశ, జూన్ 1న ఏడో దశ
- జూన్ 4న కౌంటింగ్




- ఈవీఎంలు : 55 లక్షలు పోలింగ్ కేంద్రాలు :10.5 లక్షలు
- పోలింగ్ అధికారులు, భద్రతా సిబ్బంది :1.5 కోట్లు
- నోటిఫికేషన్ : ఏప్రిల్ 18
- నామినేషన్ల గడువు : ఏప్రిల్ 25
- నామినేషన్ల పరిశీలన : ఏప్రిల్ 26
- ఉపసంహారణ : ఏప్రిల్ 29
- పోలింగ్ : మే 13
- ఓట్ల లెక్కింపు : జూన్ 4

న్యూఢిల్లీ: రాష్ట్రంలో తెలంగాణలో మొత్తం 17లోక్‌సభ స్థానాలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి మే 13న పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహరణకు గడువిచ్చింది. జూన్ 4న కౌంటింగ్ జరుగుతుంది. న్యూఢిల్లీ : ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగాలని అన్నారు. ఎన్నికల విధుల్లో వాలంటీర్లతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొనకూడదని సీఈసీ స్పష్టం చేసింది. శనివారం నాడిక్కడ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ సంధూలతో కలిసిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 85 ఏండ్లు దాటిన వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో పోలింగ్ స్టేషన్‌కు రాలేని స్థితిలో ఉన్నవారు ఇంటి నుంచి ఓటు వేయవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చిన్నారులను ఉపయోగించుకోవొద్దని సూచించారు. అరుణాచల్, గోవా, సిక్కిం మినహా అన్ని రాష్ట్రాలు, ఢిల్లీ, జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాల్లో పార్లమెంటరీ స్థానాల అభ్యర్థులు గరిష్ఠంగా రూ.95 లక్షలు ఖర్చు చేసుకోవచ్చని తెలిపారు. ఈ మూడు రాష్ట్రాలు, మిగతా కేంద్రపాలిత ప్రాంతాల అభ్యర్థులకు మాత్రం రూ.75 లక్షల పరిమితి విధించినట్లు పేర్కొన్నారు. ఇక, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలో అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులు రూ. 40 లక్షలు, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అభ్యర్థులు రూ.28 లక్షలు ఖర్చు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఎలాంటి విద్వేష ప్రసంగాలు చేయకూడదని, కులం, మతం ఆధారంగా ఓట్లు అడగొద్దని రాజకీయ పార్టీలకు సూచించారు. వ్యక్తిగత జీవితం లక్ష్యంగా విమర్శలు ఉండొద్దని, తప్పుదోవ పట్టించే ప్రకటనలకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రత్యర్థులను అవమానపరిచేలా సోషల్ మీడియా పోస్టులు పెట్టకూడదని, ప్రచార సమయంలో రాజకీయ పార్టీలు వికలాంగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. నకిలీ సమాచారంతో జాగ్రత్తగా ఉండాలని రాజీవ్ కుమార్ హెచ్చరించారు. పార్టీలు బాధ్యతాయుతమైన సోషల్ మీడియా ప్రవర్తనను కలిగి ఉండాలని, నకిలీ వార్తల మూలకారకులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

### పోలింగ్ ఇలా :

543 స్థానాల్లో 412 జనరల్ కేటగిరీ, 84 ఎస్సీ, ఎస్టీ రిజర్వ్ స్థానాలు ఉన్నాయి. మొదటి దశ(ఏప్రిల్ 19)లో 21 రాష్ట్రాల్లోని 102 లోక్‌సభ స్థానాలకు, రెండో దశ (ఏప్రిల్ 26)లో 13 రాష్ట్రాల్లోని 89 లోక్‌సభ స్థానాలకు, మూడో దశ (మే 7)లో 12 రాష్ట్రాల్లోని 94 లోక్‌సభ స్థానాలకు, నాలుగో దశ (మే 13)లో 10 రాష్ట్రాల్లోని 96 లోక్‌సభ స్థానాలకు, ఐదో దశ (మే 20)లో 8 రాష్ట్రాల్లోని 49 లోక్‌సభ స్థానాలకు, ఆరో దశ (మే 25)లో 7 రాష్ట్రాల్లోని 57 లోక్‌సభ స్థానాలకు, ఏడో దశ (జూన్ 1)లో 8 రాష్ట్రాల్లోని 57 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు.

అరుణాచల్‌ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ డయ్యూ, ఢిల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘాలయ, నాగలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్ ఇలా 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒకే దశలో పోలింగ్ జరనుంది. అదే విధంగా కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్ నాలుగు రాష్ట్రాల్లో రెండు దశల్లోనూ, ఛత్తీస్‌గఢ్, అస్సాం రాష్ట్రాల్లో మూడో దశల్లోనూ ఒరిస్సా, మధ్యప్రదేశ్, జారండ్ మూడు రాష్ట్రాల్లో నాలుగు దశల్లోనూ మహారాష్ట్ర, జమ్మూకాశ్మీర్ ఐదు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. ఆరు దశల పోలింగ్ ఏ రాష్ట్రంలో కూడా లేదు.

మిగతా 8లో..

# కవిత అరెస్టు పొలిటికల్ డ్రామా

- అది మోడీ, కేసీఆర్ ముందస్తు స్క్రిప్ట్
- పార్లమెంటు ఎన్నికల్లో సానుభూతి కోసమే..
- కూతుర్ని అరెస్టు చేస్తే తండ్రి స్పందించడా?
- ఈసారి మోడీ- ఈడీ కలిసేవచ్చారు
- పార్లమెంట్ ఎన్నికలు మాకు రిఫరెండమే:
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు ఓ పొలిటికల్ డ్రామా అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కొట్టిపారేశారు. పార్లమెంటు ఎన్నికల్లో సానుభూతి కోసం బీఆర్ఎస్, అవినీతిపై చర్యలు తీసుకున్నాం అని చెప్పుకుని ఓట్లు రాబట్టుకోవాలని బీజేపీ పడుతున్న తాపత్రయం, ఆడుతున్న నాటకాలు తప్ప దీనిలో ఇంకేం లేదని తేల్చిచెప్పారు. గడచిన పదేండ్లలో ప్రజలకు ఏం చేశామో చెప్పుకొనే పరిస్థితి మోడీకి లేదనీ, రాష్ట్రంలో కేసీఆర్ ఏం చేశారో ప్రజలకు అర్థం అయ్యిందనీ, అందుకే ఎన్నికలకు ముందు సెంటిమెంట్ డ్రామాకు తెరతీశారని విమర్శించారు. "కూతుర్ని అరెస్టు చేస్తే తండ్రి స్పందించకపోవడం విచిత్రంగా ఉందన్నారు. అలా కాదనుకున్నా ఆమె ఆపార్టీకి చెందిన ఎమ్మెల్సీ. కనీసం పార్టీ అధ్యక్షుడిగా అయినా ఆయన స్పందించాలి కదా" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌పార్టీ వందరోజుల పాలన సంపూర్ణ తృప్తిని ఇచ్చిందనీ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం కృషి చేశామన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలు కచ్చితంగా తమ వంద రోజుల పాలనకు రిఫరెండంగానే భావిస్తున్నామన్నారు. పదేండ్ల మోడీ పాలన, పదేండ్ల కేసీఆర్ పాలన, వందరోజుల కాంగ్రెస్ పాలన రిపోర్టులన్నీ ప్రజల ముందు ఉన్నాయనీ, ప్రజలు వాటిని చూసి ఎవర్ని గెలిపించాలో నిర్ణయిస్తారని చెప్పారు. సర్వేలన్నీ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ 12 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధిస్తుందని చెప్తున్నాయనీ, అందుకే మోడీ, ఈడీ, కేసీఆర్ కలిసే అరెస్టుల డ్రామాకు తెరలేపారని అన్నారు. గతంలో ఈడీ వచ్చాక మోడీ వచ్చేవారనీ, ఈ సారి మోడీ ఈడీ కలిసే రాష్ట్రానికి వచ్చారనీ, మోడీ కనుసన్నల్లోనే ఈడీ పనిచేస్తుందనడానికి ఇంతకంటే ఉదాహరణ ఇంకేం కావాలన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నమోదైన మద్యం కుంభకోణం కేసులో కవిత అరెస్టు జరిగిందనీ, మరి పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అనేక అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న బీజేపీ నేతలు కేసీఆర్‌పై ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈ నాటకం వెనుక రాజకీయంగా కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీయాలనే ఎత్తుగడ ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియనే అవహేళన చేసిన మోడీకి, తెలంగాణ పదాన్ని ఉచ్ఛరించే అర్హత కూడా లేదన్నారు. సాగునీరు, విద్యుత్‌రంగాల వ్యవహారాలపై న్యాయవిచారణకు ఆదేశించామన్నారు. వేలకోట్ల రూపాయల దోపిడీలో బినామీలుగా ఎవరో అనామకుల్ని పెట్టి, వారిని అరెస్టులు చేస్తే సరిపోతుందని తాము భావించట్లేదని స్పష్టం చేశారు. తమకు తీగ దొరికిందనీ, డొంక కదిలిస్తున్నామని చెప్పారు. దేశ సార్వభౌమాధికారాన్నే సవాలు చేసిన కసబ్ వంటి ఉగ్రవాదికి ఉరివేయాలన్నా విచారణ చేసే శిక్షలు వేశారనీ, విచారణ లేకుండా తాము ఎవర్నీ శిక్షించబోమన్నారు. దీనిలో కక్షసాధింపు చర్యలు ఉండవనీ, చట్ట పరిధిలో విచారణ చేసి శిక్షలు వేస్తామన్నారు. కవిత అరెస్టు సమయంలో మాజీ మంత్రి టీ హరీశ్‌రావు చేతులు కట్టుకొని నించున్నారనీ, ఇవాళ ఇట్లైంది మిగతా 8లో..



## ఇసుర్రాయిలో తెలంగాణ నలిగిపోయింది

కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజల స్వప్నాలను ఛిద్రం చేశాయి

నాగర్‌కర్నూల్ బీజేపీ సభలో ప్రధాని మోదీ ఫైర్

ప్రజల పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి అన్నట్టు తయారైంది

వచ్చే ఐదేళ్లు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం నాశనం కాకుండా ఉండాలంటే 17 సీట్లలో బీజేపీని గెలిపించండి

ఈసారి రెండంకెల సీట్లలో గెలిపించి ఆశీర్వదించండి

అవినీతికి పాల్పడిన ఎవరినీ శిక్షించకుండా వదిలిపెట్టబోమని వ్యాఖ్య


ఏఐ టెక్నాలజీతో ఎక్స్‌లో తన ప్రసంగాలను తెలుగులో వినాలని ప్రధానమంత్రి మోదీ విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య తెలంగాణ ఇసుర్రాయిలో పడిన మాదిరిగా నలిగిపోయిందని.. ఆ రెండూ పార్టీలు కలసి తెలంగాణకు సంబంధించిన ప్రతీ స్వప్నాన్ని ఛిద్రం చేశాయని ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజమెత్తారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
17-03-2024
2

## పరీక్ష కేంద్రాలు పరిశీలన



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె శనివారం మండల కేంద్రం తో పాటు మామిళ్ళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను సందర్శించి పాఠశాలలో ఉన్న సౌకర్యాలు పరిశీలించారు అనంతరం తహశీల్దార్ సంఘ మిత్ర మాట్లాడుతూ ఈ నెల 18 వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పరీక్షల సమయంలో ఎలాంటి మాస్ కాపీకి అవకాశం లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు పరీక్షలలో మామిళ్ళగూడెం సెంటర్లో 83 మంది మోతె సెంటర్లో 108 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని పరీక్ష కేంద్రాలలో మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఫర్నిచర్ తరగతి గదుల్లో ఫ్యాన్ లు, ప్రతి గది కి వెంటిలేషన్, సీసీ కెమెరాల ఏర్పాటును అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బాలికలను చెక్ చేయుటకు మహిళ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, గంట ముందు ప్రతి ఇన్విజిలేటర్ సెంటర్‌కి రావాలని మొబైల్ ఫోన్ లను సెంటర్ లోకి అనుమతించేది లేదని అధికారులు సెంటర్ చీఫ్ లకు తెలియజేశారు. ఈ కార్యక్రమం అధికారి హరిసింగ్ మండల విద్యాధికారి గోపాల్ రావు మామిళ్ళ గూడెం సెంటర్ చీఫ్ శ్రీనివాస్ మోతె సెంటర్ చీఫ్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## నాగులవంచ గ్రామంలో ధర్నా..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ నాగులవంచ గ్రామంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, మండల పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, వంకాయలపాటి లచ్చయ్య, నామవరం సర్పంచ్ కొండల రావు, తిమ్మినేనిపాలెం ఎక్స్ ఎంపీటీసీ సభ్యులు తెల్ల గొర్ల కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె మదార్, పోటు బ్రిక్షం, గంధం సుధాకర్, కందరబోయిన తిరపయ్య, ముప్పిడి వెంకటేశ్వర్లు, అంబటి వెంకటి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమెరికాలో పీజీ సీటు సాధించిన డాక్టర్ సంధ్య



టైమ్స్ ఆఫ్ వార్త - మధిర

అమెరికాలోని ప్రఖ్యాత సౌత్ జార్జియా మెడికల్ సెంటర్ నందు పీజీ( రెసిడెన్సి ) సీటును శ్రీ సంధ్య మోటర్స్ అధినేత లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి కుమార్తె డాక్టర్ సంధ్య లక్కిరెడ్డి సాధించారు. ఇంటర్నల్ మెడిసిన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ( రెసిడెన్సి ) చేసేందుకు ఆమెకు సీటు లభించింది. జూలై 2024 నుండి క్లాసులు జరగనున్నాయి . సంధ్య 2022 లో కాటూరి మెడికల్ కాలేజీ నుండి ఎంబీబీఎస్ లో డిస్టింక్షన్ సాధించారు. అనంతరం యూఎస్ ఎంఎల్ఇ ద్వారా ఇంటర్నల్ మెడిసిన్ ద్వారా పీజీ లో సీట్ సాధించారు. ప్రఖ్యాత సౌత్ జార్జియా మెడికల్ సెంటర్ నందు సీటు సాధించిన సంధ్య ను ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి , ప్రముఖ వైద్యులు డాక్టర్ కుడుముల వెంకట రామి రెడ్డి , భరత్ విద్యా సంస్థల అధినేత శీలంవెంకట్ రెడ్డి, విద్యాలత కటికల క్రిష్ణా రెడ్డి , అరుణ , మడుపల్లి ఉన్నత పాఠశాల గణిత అధ్యాపకులు బూసా కోటేశ్వర రావు , సుమ తదితరులు అభినందించారు.

## జాతీయ మెగా లోకదాలత్‌లో 1045 కేసులు పరిష్కారం

టైమ్స్ ఆఫ్ వార్త - మధిర

జాతీయ మెగా లోక్ అదాలత్ లో మధిర జూనియర్ సివిల్ జడ్జి టీ కార్తీక రెడ్డి గారి అధ్యక్షతన శనివారం రెండు లోకదాలత్ బెంచ్ లు ఏర్పాటు చేసి 1045 కేసులు పరిష్కరించారు .ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 81 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా 144100 జరిమానా విధించారు. 2 సివిల్ కేసులు రాజీ అయ్యాయి. అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 129 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా 1,20,000 జరిమానా విధించారు. 6సివిల్ కేసులు పరిష్కారం అయ్యాయి .అదేవిధంగా ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శ్రీ ఎం అబ్రహం గారి నేతృత్వంలో జరిగిన లోకదాలత్ బెంచ్ లో 527 కేసులు పరిష్కారం కాగా 55350 రూపాయలు జరిమానా విధించారు .ఈ సందర్భంగా జరిగిన న్యాయ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి శ్రీ టీ కార్తీక రెడ్డి మాట్లాడుతూ యువత మద్యానికి మత్తుపదార్థాలకి బానిసలు కాకూడదని అదేవిధంగా మద్యం సేవించి వాహనాన్ని నడిపినట్లైతే తీవ్ర చర్యలుగా కోర్టు భావిస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఏపీపీలు నాగలక్ష్మీ ,భద్రయ్య ,న్యాయవాదులు పోలీసులు ,బ్యాంక్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు .



# ఏరియా స్టోర్స్ ప్రమాదంలో కార్మికుడి మృతి

**మృతుడు కాసిపేట 2గని కార్మికుడు కర్రె రాజు**
**డబ్ల్యూ స్టాప్ రేకులు ఎస్కార్ట్ తో లోడ్ చేస్తుండగా ప్రమాదం**
**స్వింగ్ తెగి కార్మికునిపై పడిన డబ్ల్యూ స్టాప్ రేకులు**
**యాజమాన్యం తప్పిదం వల్లనే కార్మికుని మృతి**
**కార్మిక సంఘాల నాయకుల ఆరోపణ**
**పుట్టినరోజు మరుసటి రోజే కబళించిన మృత్యువు**






టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

సింగరేణి ఏరియాలోని ఏరియా స్టోర్స్ లో శనివారం జరిగిన ప్రమాదంలో కాసిపేట 2గనికి చెందిన జనరల్ మజ్దూర్ కార్మికుడు కర్రే రాజు (36)మృతి చెందిన సంఘటన కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే....ఏరియాలోని కాసీపేట 2 గనికి ఏరియా స్టోర్స్ నుండి మెటీరియల్స్ తీసుకుపోవడానికి గని కార్మికులు ఏడుగురు ఉదయం ఏరియా స్టోర్స్ కి వచ్చి, మెటీరియల్ లను లారీలో లోడ్ చేస్తున్నారు. ఈక్రమంలో భూగర్భ గనులలో రూఫ్ సపోర్ట్ చేయుటకు ఉపయోగించే డబ్ల్యూ స్టాప్ రేకులు 50 రేకులను ఎస్కార్ట్ సహాయంతో లారీలోకి ఎక్కించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో ఎస్కార్ట్ కు డబుల్ స్టాప్ రేకులకు ఉన్న స్వింగ్(త్రాడు లాంటిది) ఒకేసారి తెగి,రాజు తొడ, పొట్ట భాగంలో పడింది. వెంటనే తోటి కార్మికులు రాజు ను హుటాహుటిన సింగరేణి కేకే 1 డిస్పెన్సరికి అక్కడి నుండి రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి కి తరలించగా,కార్మికుడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. ప్రమాద స్థలిని కార్పొరేట్ సేఫ్టీ జిఎం గురువయ్య పరిశీలించగా, ప్రమాద స్థలిని,ఏరియా ఆసుపత్రి లోని కార్మికుని మృతదేహాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, ఏరియా ఉన్నత అధి కారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు సందర్శించి, కార్మికుల మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతి చెందిన రాజుకు భార్య, ఒక కుమారుడు కలరు. రాజు మృతితో వారి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కాగా శుక్రవారం రాజు జన్మదిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించగా, మరుసటిరోజే రాజు మృత్యువాత పడటంతో రాజు కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, స్నేహితులు కలిచివేసిందని, జన్మదిన సందర్భంగా రాజుతో వారు గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ, కన్నీటి పర్వతమయ్యారు.

### యాజమాన్యం తప్పిదం వల్లే కార్మికుడి మృతి

ఏరియా స్టోర్స్ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడు కర్రే రాజు మృతికి సింగరేణి యాజమాన్యం తప్పిదం వల్లనే సంభ వించిందని ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, సిఐటియు వివిధ కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. అనేకమార్లు ఏరియా స్టోర్స్ లో టెండాల్ సూపర్వైజర్ కార్మికుని నియ మించాలని, ఏరియా వ్యాప్తంగా అన్ని గనులకు, విభాగాలకు మెటీరియల్ సరఫరా చేసే ఏరియా స్టోర్ లో పర్మినెంట్ ఎం వాహనాలు లేవని సూచించినప్పటికీ సింగరేణి ఏరియా యాజమాన్యం పెడ చెవిన పెట్టిందని ఆరోపించారు. మొన్న టికి మొన్న నిర్వహించిన మల్టీ జోనల్ సమావేశాల్లో సైతం సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం శూన్య మన్నారు. గతంలో సైతం పలు కార్మిక సంఘాలు డిడిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్ణయాత్మక సమావేశంలో సైతం సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, ఎన్ని సమావేశాలలో యాజమాన్యం దృష్టికి సమస్యలు తీసుకెళ్లినప్పటికీ యాజమాన్యం నుండి స్పందన కరువైందన్నారు. అదేవిధంగా ఏరియా స్టోర్స్ లో లోడింగ్, అన్ లోడింగ్ కాంట్రాక్ట్ కార్మికులు గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తుండగా, ఇటీవల వారి టెండర్ కాల పరిమితి ముగియడంతో ఏరియా యాజమాన్యం టెండర్ కాల పరిమితి పెంచడం, కొత్త టెండర్లను పిలవడం చేయకుండా, లోడింగ్, అన్లోడింగ్ కార్మికులను తొలగించిందని, దీంతో అనుభవం లేని కార్మికులతో యాజమాన్యం మెటీరియ్ లను లోడింగ్, అన్లోడింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు. అనుభవం ఉన్న లోడింగ్, అన్లోడింగ్ కాంట్రాక్ట్ కార్మికులు విధుల్లో ఉంటే కార్మికుని ప్రాణాలు దక్కేవని తెలిపారు. కార్మికుల సంక్షేమం, రక్షణకు సంబంధించి సూచనలు చేసినప్పుడు వాటిని అమలు చేయని యాజమాన్యం ఎందుకు రక్షణ సమావేశాలు, మరి ఏ ఇతర సమావేశాలు కానీ నిర్వహించడం దేనికని ప్రశ్నించారు. కార్మికులు ప్రాణాలు పోయిన తర్వాత బాధపడడం కన్నా ముందుగానే కార్మికులకు నాణ్యమైన పనిముట్లు, రక్షణ సామాగ్రి అందిస్తే కార్మికులు ప్రమాద బారిన పడి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉండదన్నారు. అదేవిధంగా సింగరేణి యాజమాన్యం ఉత్పత్తిపై పెట్టిన దృష్టి కార్మికులపై కార్మికుల అందించే రక్షణ పరికరాలపై పెట్టకపోవడం వల్లనే కార్మికుడి ప్రాణాలు కోల్పోయాడన్నారు. 3టన్నుల సామర్థ్యం కల స్వింగ్ కేవలం 1.25 టన్నుల బరువుకే తెగిపోవడంతోనే కార్మికుడు మృత్యువాత పడ్డారని, దీనిని బట్టే కార్మికులకు అందించే రక్షణ పరికరాలు, పనిముట్లు ఎంత నాణ్యమైనవి అందిస్తున్నారో అవగతం అవుతుందని తెలిపారు. రక్షణ సామాగ్రిని పరీక్షించాల్సిన అధికార యంత్రాంగం అవేవి పట్టించుకోకుండా కేవలం ఉత్పత్తి వేటలో పడి, కార్మికుల రక్షణను గాలికి వదిలి వేస్తున్నారని విమర్శించారు. పెద్ద ఎత్తున సామాగ్రిని తరలిస్తున్న సమయంలో టెండల్ కార్మికులను,అనుభవం ఉన్న కార్మికులను కాకుండా అవగాహన లేని కార్మికులను పురమాయించడం సైతం ప్రమాదానికి కారణమని ఆరోపిస్తున్నారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలని, కార్మికుని మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం తోపాటు మృతుని కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యులలో ఒక్కరికి సూటబుల్ జాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి ఎదుట కొద్దిసేపు ధర్నాను సైతం నిర్వహించారు.

# రెండో విడత దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

**చిట్టిపోగు అంబేద్కర్ నాగరాజు**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలని చింతకాని మండలం అంబేద్కర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిట్టిపోగు అంబేద్కర్ నాగరాజు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం ప్రధాన కూడలి జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం చిట్టిపోగు అంబేద్కర్ నాగరాజు మాట్లాడుతూ చింతకాని మండలం పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు ఎంపిక చేసి రెండు సంవత్సరాలు కావస్తున్న కొందరికి మొదటి విడత మరికొందరికి రెండో విడత నిధులు లబ్ధిదారులకు ఇంకా చేరలేదు. పలుమార్లు చింతకాని మండలంలో దళితులు దళిత సంఘాలు. అధికారులకు నాయకులకు ఎన్ని సార్లు దరఖాస్తులు పెట్టుకున్న చేస్తాం చూస్తాం అనే మాట తప్ప. అధికారుల ఆఫీసుల చుట్టూ మా చెప్పులు అరిగేల తిరిగిన గొంతు చించుకొని మొరపెట్టుకున్న మా దళితుల గోడును వినే వారే లేరు. ఇకనైనా దయవుంచి మా దళితులపై కనికరం చూపించి దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలని చేయలేని పక్షంలో జిల్లాలో పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు ధర్నాలు రాస్తారోకోలు చేస్తాం. మా దళితుల కోసం ఏ పోరాటం కోసమేనా చిట్టిపోగు అంబేద్కర్ నాగరాజు నేను సిద్ధం. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,జననేత పేద ప్రజల కష్టం తెలిసిన మనిషి మంత్రి పొంగులేటి శ్రీనన్న, సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు కి నా విన్నపము దయచేసి మా దళితులకు వెంటనే రెండవ విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమానికి చింతకాని మండలం దళితులు ,దళిత సంఘాల నాయకులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అట్టహాసంగా రోటరీ నగర్ జెడ్పి ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ జెడ్ పి ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం అట్టహాసంగా నిర్వహించారు .పాఠశాల ప్రధానోద్యక్షుడు మోతుకూరి మధు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రెడ్ క్రాస్ సంస్థ జిల్లా బాధ్యులు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్లు, జామెంట్రీ బాక్సు ,పెన్నులు అందజేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రగతిపై ప్రధానోపాధ్యాయులు మధు మాట్లాడుతూ మౌలిక వసతుల పరంగా పాఠశాల జిల్లాలో అగ్ర గ్రామగా ఉందన్నారు నూరు శాతం ఫలితాల సాధనకు కృషి చేస్తున్నామని తల్లిదండ్రులకు వివరించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మ, నాగేంద్రబాబు ,రామకృష్ణ, పద్మావతి ,సుభాషిని, నాగమణి ,సునీల ,రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో ముమ్మరంగా ఇంటి పన్నుల వసూళ్లు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీ కార్యదర్శిని తాళ్లూరి.జయశ్రీ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఇంటి పన్నుల వసూళ్లు చేయడం జరుగుతుంది. ఇంటి పన్ను ల వసూళ్ల కార్యక్రమాన్ని గ్రామ ప్రత్యేకాధికారి,మండల ఈఓఆర్డి మల్లెలరవీంద్ర ప్రసాద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2023-24 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఇంటి పన్నుల వసూళ్ల కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. గ్రామంలో నివాస గృహం కలిగి వున్న ప్రతి ఒక్కరూ తప్పని సరిగాసకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని, తద్వారా గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించాలని 100% ఇంటి పన్నులు చెల్లించి, గ్రామాన్ని మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాజలం**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాజలం అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని మర్రిగూడెం ఒకటో అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షరాభాష్యం నిర్వహించారు. అనంతరం తల్లులకు ప్రసవం సమయంలో పాటించాల్సిన పద్ధతుల గురించి అలాగే పుట్టిన పిల్లలకు ముర్రుపాల తాగించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రమాదేవి, అంగన్వాడి ఆయా రాజమ్మ, గర్భిణీ స్త్రీలు, తల్లులు, పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ నిర్మాణానికి ఐదు లక్షల అందజేసిన బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి రెడ్డి సంఘం ప్రహరీ గోడ నిర్మాణానికి బిజెపి అభ్యర్థి ఎంపీ బీబీ పాటిల్ తన నివాసానికి వచ్చిన బిజెపి నాయకులకు 5 లక్షల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ నాయకులు పైడి మల్ లక్ష్మీనారాయణ గుప్తా, పోతుల పొగడ శ్రీనివాస్ రెడ్డి, పయ్యావుల శంకర్ గౌడ్, మోత్కపేట లక్ష్మారెడ్డి, ఎద్దు బలే సాయికిరణ్, తోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (17-03-24)f_times of varha main (13-2).qxd 3/17/2024 6:49 AM Page 3



# రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

**ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలి**

**ఆమె అరెస్టు పిరికిపంద చర్య**

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి



బిఆర్ఎస్ పార్టీని, రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేక, ఆయన కుమార్తె ఎమ్మెల్సీ కవితను రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అరెస్టు చేశారని, ఆమెను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజారమేష్, గాండ్ల సమ్మయ్య లు డిమాండ్ చేశారు. కవిత అరెస్టుకు నిరసనగా బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జాతీయ రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ కవితను దుర్మార్గంగా, నీచాతి నీచంగా, సోదా పేరుతో వచ్చి, అరెస్టు చేయడం పిరికిపంద చర్య అని అభివర్ణించారు. కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఇద్దరు ఒకటేనని, బిఆర్ఎస్ పార్టీని లేకుండా చేద్దామని నీచమైన ఆలోచనతోనే తప్పుడు కేసుల్లో ఇరికించి, అరెస్టు చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కవితను వెంటనే విడుదల చేసి, సాక్షాలు ఏమన్నా ఉంటే న్యాయపరంగా కొట్లాడాలని సవాలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మార్పు అని తప్పుడు వాగ్దానాలు చేసి, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి, పచ్చగా, సస్యశ్యామలంగా ఉన్న తెలంగాణను నేడు ఆత్మహత్యల తెలంగాణగా మార్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామిడి కుమార్, జాడి శ్రీనివాస్, పోగుల మల్లయ్య, రేవల్లి ఓదెలు, జిలకర మహేష్, గడ్డం సంపత్, గడ్డం రాజు, బొద్దుల ప్రేమ్ సాగర్, పారుపల్లి తిరుపతి, అనిల్ రావు, అలుగుల సత్తయ్య, రాజు, గోపతి రాజ్యం, సదానందం, బండారి రవీందర్, చంద్రమౌళి, రామిడి లక్ష్మి కాంత్, శివ, మణి తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌కు పెరుగుతున్న మద్దతు

**బీజేపీ లో చేరిన ప్రముఖ వ్యాపార వేత్త పోతుల బొగడ శ్రీనివాస్ రెడ్డి**

**బీబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జహీరా బాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కు రోజు రోజుకు మద్దతు పెరుగుతుంది. బీజేపీ ఎంపీ అభ్యర్థి గా బీ బీ పాటిల్ ను బలపరుస్తూ పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. బాన్సువాడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పోతుల బొగడ శ్రీనివాస్ రెడ్డి తో పాటు హిందూ సంఘాల నాయకులు సాయి ,సిద్దార్థ హైదరాబాద్ లోని బంజారా హిల్స్ లో ఎంపీ కార్యాలయం లో బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరారు. ఎంపీ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జహీరా బాద్ నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎంపీ బీబీ పాటిల్ గెలుపే లక్ష్యం గా కృషి చేసి, భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోర్లం అంబేద్కర్ సంగం ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్సిరామ్ జయంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలోఅంబేద్కర్ యువజన సంగం ఆధ్వర్యంలో బహుజన రాజ్యం కోసం తన జీవితం ను త్యాగం చేసిన ..గొప్ప వ్యక్తి మాన్య శ్రీ కాన్సిరామ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బోర్లం అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు నల్లోళ్ల సాయిలు, అంబేద్కర్ యువజన సంగం కోశాధికారి మన్నె అనిల్ కుమార్, దళిత సంగం సభ్యులు మన్నె చిన్న సాయిలు డాక్టర్ సాయిలు, మన్నె ఐకేపీ సాయిలు ఎర్రోళ్ల బాలు, మోచి గంగారాం, నిగమొల్ల గంగారాం, నల్లోళ్ల సచిన్, సాయిలు, బేగరి శ్రీనివాస్, తదితరులు, పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గ్రామ ఎంపీటీసీ శ్రావణి దేవేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామానికి చెందిన మేదరి పోచమ్మ అనారోగ్యంతో చని పోవడం వల్ల వారి కుటుంబ పరిస్థితి అంత్యక్రియలు నోచుకోని పరిస్థితిలో కుటుంబం ఉందని తెలుసుకున్న గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు తనవంతు సహాయంగా 2500 రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు. ప్రతి బీదవారి కుటుంబాలకు మేమున్నామంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నేత జనార్దన్ రెడ్డి, పట్లోళ్లదేవేందర్ రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

# హనుమాన్ మాల ధరించిన దీక్షాపరులకు బిక్ష ఏర్పాటు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ విద్యా జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హనుమాన్ పీఠం దీక్షా స్వాముల ఆధ్వర్యంలో హనుమాన్ మాలా ధరించిన దీక్షాపరులకు శనివారం మధ్యాహ్నం బాన్సువాడ మున్సిపాలిటీ కంప్యూటర్ ఆపరేటర్ బోడ గాయత్రి- వెంకటల ఆర్థిక సౌజన్యంతో అన్న ప్రసాదం వితరణ చేపట్టారు. ఒకరోజు బిక్షకు 3000 రూపాయలు ప్యాకేజీ ఉన్నట్లు భిక్ష ఇన్చార్జ్ గోఖన్ శంకర్ గౌడ్ గురు స్వామి తెలిపారు. హనుమాన్ స్వాములకు బిక్ష పెట్టాలని అనుకునే భక్తులు..9492480475.. నంబర్ కు సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు అంబిలి పూర్ రాజు, గోక న్ శంకర్ గౌడ్, శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి బాన్సువాడ మండల అధ్యక్షుడు గాండ్ల తేలి ఉమా మహేష్ కుమార్, వేముల గంగాధర్ (లంక), పల్లికొండ సాయి కుమార్, తులసి రామ్ మారుతి, సాయిబాబా గౌడ్ తో పాటు, పాత బాన్సువాడ ,తాడుకోల్, బుడిమి, కొల్లూర్ ,కోయగుట్ట, గ్రామాలకు చెందిన 40 మంది స్వాములు పాల్గొన్నారు.

# బోర్లంలో 10 క్లాస్ ఫేర్వల్

**మాజీ సర్పంచ్ కే సరళ శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల లో జరిగిన పదోవ తరగతి ముగింపు వేడుకలు పాఠశాల హెడమాస్టర్ వెంకట రమణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు హాజరైన మాజీ సర్పంచ్ కే. సరళ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు శ్రద్దగా చదివి 9.5శాతం ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థుల కు 1000చొప్పున డొనేషన్ ఇస్తానని సర్పంచ్ సరళ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఎస్ ఎం సి చైర్మన్ మమ్మాయి కాశీరం, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడ అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం వారోత్సవాల వేడుకలు..




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని ఐదవ అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషణ పక్షం వారోత్సవ వేడుకలను సూపర్వైజర్ సౌభాగ్య ప్రత్యేక పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీసీఈ పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత, ఫ్రీ స్కూల్ కార్నర్స్ ప్రదర్శన, మిల్లెట్స్, చిరుధాన్యాలు ప్రాముఖ్యత, దేశి బొమ్మల వినియోగం ఇతరత్రా అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని తల్లులు అంగన్వాడీ టీచర్లు పిన్నూరి మహాదేవి, బాలమణి, స్వరూప, అరుణ, జయ పాల,తో పాటు అంగన్వాడి కేంద్రం సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, కాలనీవాసులు, తదితరులు ,పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలి

**ఆమె అరెస్టు పిరికిపంద చర్య**

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:



బిఆర్ఎస్ పార్టీని, రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేక, ఆయన కుమార్తె ఎమ్మెల్సీ కవితను రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అరెస్టు చేశారని, ఆమెను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్, టిబిజికెఎస్ నాయకుడు మేడిపల్లి సంపత్ లు డిమాండ్ చేశారు. కవిత అరెస్టుకు నిరసనగా బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం పట్టణంలోని సాయి బాబా గుడి ఎదుట కోల్ బెల్ట్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి, బిజెపి, కాంగ్రెస్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ కవితను దుర్మార్గం గా, నీచాతి నీచంగా, సోదా పేరుతో వచ్చి, అరెస్టు చేయడం పిరికిపంద చర్య అని అభివర్ణించారు. కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఇద్దరు ఒకటేనని, బిఆర్ఎస్ పార్టీని లేకుండా చేద్దామని నీచమైన ఆలోచనతోనే తప్పుడు కేసుల్లో ఇరికించి, అరెస్టు చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కవితను వెంటనే విడుదల చేసి, సాక్షాలు ఏమన్నా ఉంటే న్యాయపరంగా కొట్లాడాలని సవాలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మార్పు అని తప్పుడు వాగ్దానాలు చేసి, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి, పచ్చగా, సస్యశ్యామలంగా ఉన్న తెలంగాణను నేడు ఆత్మహత్యల తెలంగాణగా మార్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టిబిజికెఎస్ ఓ రాజశేఖర్, మద్ది శంకర్, ఎండి అబ్బాస్, బడికెల సంపత్, బండారి సూరిబాబు, బోరిగం వెంకటేష్, బట్టు రాజ్ కుమార్, కనకం రవీందర్, తొగరి వెంకన్న, సీపెల్లి సాగర్, రాం శేఖర్, సోషల్ మీడియా, పార్టీ, మహిళ, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా గుడిగుట్ల శ్రీనివాస్ గుప్తా నియమకం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ గా బాన్సువాడ పట్టణానికి చెందిన గుడ్ల శ్రీనివాస్ గుప్తాను నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షురాలు కుమారి అరుణతార శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. అసెంబ్లీ కన్వీనర్‌గా తనపై నమ్మకం ఉంచి బాధ్యతల అప్పగించిన మాజీ ఎమ్మెల్యే లు కుమారి అరుణతార, ఎండల లక్ష్మీనారాయణ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, కో- కన్వీనర్ భూపాల్ రెడ్డి, నాయకులు తృప్తి ప్రసాద్ గుప్తా, ఎద్దు బలే సాయికిరణ్, తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీని ప్రకటించాలి

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్**

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-



కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీ ని ప్రకటించాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ శనివారం ప్రకటనలో కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివంగత నేత కాకా వెంకటస్వామి, ఆయన కుటుంబం ఎల్లప్పుడూ పేద ప్రజల కోసం, కార్మికుల కోసం పోరాడే కుటుంబమని తెలిపారు. పట్టణ ప్రజలు నేడు గోదావరి నీరు తాగుతున్నారంటే అది కాక వెంకటస్వామి కృషి వల్లనే అని, అదేవిధంగా పట్టణంలో ప్రతి వార్డులలో విశాఖ ట్రస్ట్ ఆధ్వర్యంలో బోర్లు వేయడం తోపాటు వేసవి దప్పిక తీర్చడానికి ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేసిన ఘనత చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి దని వివరించారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నిస్వార్థపరులని, ఎవరి నొప్పించకుండా ప్రతి ఒక్కరికి సహాయం చేసే గుణం కలవారని, వారి తనయుడు గడ్డం వంశీకృష్ణ సైతం వారి తండ్రి బాటలో నడుస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారన్నారు. కాంగ్రెస్ అధిష్టానం పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణ ను ప్రకటించాలని పట్టణ కాంగ్రెస్ తరపున కోరుతున్నామని తెలిపారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-



మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో సిసి రోడ్ల నిర్మాణానికి శనివారం బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్, గాండ్ల సమ్మయ్య, వార్డు కౌన్సిలర్ బొద్దుల రమ్య ప్రేమ్ సాగర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ లోని ముష్కె శంకర్ నుండి 4.20 లక్షల రూపాయల వ్యయంతో మున్సిపాలిటీ సాధారణ నిధుల నుండి నూతనంగా సిసి రోడ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల పట్టణంలో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేక్ తాము నిధులు తీసుకువచ్చి పనులు చేస్తున్నామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని, గతంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అప్పటి చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ మంజూరు చేసిన నిధులతోనే అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
17-03-2024
4

# కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బారాస శ్రేణులు..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం శనివారం ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా బారాస శ్రేణులు కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదించారు. అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మెల్సీ కవితను వెంటనే బే ష రత్తుగా విడుదల చేయాలని బారాస నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల తమ ఆందోళన కార్యక్రమాలు వివిధ రూపాలలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బారాస బాన్సువాడ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, నాయకులు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, ఎర్వాల కృష్ణారెడ్డి, ఏ జాజ్, బుల్లెట్ రాజు, కౌన్సిలర్లు లింగమేశ్వర్, వెంకటేష్, అఖిల్ ఆమీర్, కిరణ్, తో పాటు ఇతర కార్యకర్తలు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# సిసి రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన నిర్మాణ పనులకు శనివారం కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్దెర హనుమాన్లు, వెంకట్ రెడ్డి, మంత్రి గణేష్, విఠల్ రెడ్డి ,బండి సాయిలు యాదవ్, బసవ బోయి, బసవ రెడ్డి ,ఇరా బోయి, నవీన్ రెడ్డి, తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# భోగ్ బండార్ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం తండాలో శనివారం గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ డాక్టర్ తపస్వి రామారావు మహారాజ్ భోగ బండార్ మహోత్సవం నిర్వహించడం జరిగింది. బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి భాగస్వాములైనట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గిరిజన విభాగం ఉపాధ్యక్షుడు ప్రతాప్ సింగ్ తో పాటు గిరిజన సోదర, సోదరీమణులు ,తాండవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం చందూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శనివారం బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో త్వరతిగతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ సింగ్ తో పాటు చందూరు మండల స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.



# ఎయిడ్స్ వ్యాధిని నిర్వహించడం అసాధ్యమేమి కాదు

**అసిస్టెంట్ డైరెక్టర్ సేతు మాధవ్**

**ఇన్వైకే ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన అవగాహన సదస్సు, వివిధ అంశాలలో పోటీలు**




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించడం కోసం తీసుకోవాల్సిన చర్యలు, వ్యాధికి సంబంధించిన అవగాహన కార్యక్రమాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా వాటి గురించి వ్యాధి నిర్మూలనకు దోహదపడాల్సిన అంశాల పై వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ సేతు మాధవ్ మాట్లాడుతూ ఎయిడ్స్ నిర్మూలన అసాధ్యమైన విషయమేమీ కాదని, అందరికీ అవగాహన కల్పించినప్పుడు ఈ వ్యాధిని సమూలంగా ప్రబలకుండా చేయవచ్చని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో అవగాహన కార్యక్రమాలు నివారణ చర్యల ద్వారా వేగంగా ఎయిడ్స్ ను అరికట్టగలిగిందని, ప్రజల సహకారము ముఖ్యంగా యువతీ యువకుల అవగాహన ద్వారా పూర్తిగా నిర్మూలన సాధ్యమేనని తెలిపారు.

ఎన్ వై కె కోఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసే ప్రయత్నాలను మించి ప్రజలు విస్తృతంగా ఎయిడ్స్ గురించి తెలియని వాళ్ళకి తెలిసేలా చెప్పడం అరక్షిత లైంగిక సంబంధాలు, వాటి వల్ల వచ్చే ఇబ్బందులను తెలియజేయడం ద్వారా ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమవుతుందని, అందుకోసం ప్రతి గ్రామంలో యువతి యువకులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపులో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖ సుధాకర్ మాట్లాడుతూ రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం ద్వారా అన్ని వ్యాధుల నుంచి శరీరాన్ని కాపాడుకోవచ్చని, దానికోసం ముఖ్యంగా అవగాహన అవసరమని, అలాంటి అవగాహనను కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నెహ్రూ యువ కేంద్రాన్ని అభినందించారు. పోటీలలో పాల్గొన్న యువతి యువకులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. పోటీల విజేతలకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖ సుధాకర్, స్రవంతి, పవన్, హరీష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం కార్మికుల పక్షాన సిఐటియు

**అలుపెరుగని పోరాటమే లక్ష్యం**

**యూనియన్ లో చేరిన సివిక్ కాంట్రాక్టు కార్మికులు**



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) నిలుస్తుందని, నిరంతరం కార్మికుల సమస్యలు, హక్కులకై వారిని ఐక్యం చేసి అలుపెరుగని పోరాటాలు చేయడమే సిఐటియు లక్ష్యమని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ తెలిపారు. సింగరేణి ఏరియాలోని మొదటి జోన్ లో పనిచేస్తున్న సివిక్ కాంట్రాక్ట్ కార్మికులు యూనియన్ పోరాటాలకు, కార్మికుల సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషికి చైతన్యవంతులై యూనియన్ లో చేరగా వారికి ఆయన యూనియన్ కండువాలు కప్పి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, కార్మికులం దరని ఐక్యం చేసి, ఐక్య పోరాటాలతో కార్మికుల హక్కులను, వేతనాలను సాధించుకోవడం కోసం నిరంతరం కార్మికులను చైతన్యం చేస్తూ, పోరాటాల వైపు నడపడంలో సిఐటియుగా ఎప్పుడు ముందుంటామని తెలిపారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేతనాలు పెంచేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదని, కార్మికుల వేతనాల పెంపుదలకై కాంట్రాక్టు కార్మికులంతా మరో మహత్తర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తిరుపతి, చంటి, రమేష్, విజయ లక్ష్మి, కొమురమ్మ, రాజేశ్వరి, గంగమ్మ, పొచ్చమల్లమ్మ, లత, సది, అప్పారావు, సురేందర్, విష్ణు, సదయ్య, జంపయ్య, శ్రీను, కనకయ్య, కొమురయ్య, సారయ్య, రాయమల్లు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండలంలో మైనార్టీ సదర్ వాళ్ళ నాన్న చిన్నుమియా చనిపోయిన విషయం తెలుసుకొని శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని, తెలియజేసి ఓదార్చి, ధైర్యం చెప్పి, భరోసా కల్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి. అనంతరం కాలువలో జారిపడి చనిపోయిన విష్ణువర్ధన్ కుటుంబాన్ని సైతం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని, వ్యక్తం చేశారు. ఓదార్చి, ధైర్యం చెప్పి, వారి వెంట మేమున్నామంటూ భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, చందురు శ్రీనివాస్ గౌడ్ తో పాటు ఆయా కుటుంబాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

# గాలి కుంటు నివారణ టీకాలు వేయించాలి

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్



పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని ఎంపీపీ గాల్ రెడ్డి చెప్పారు. మండలంలోని రాగట్లపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు వేశారు. అనంతరం మాట్లాడుతూ.. పశువులకు సోకే వ్యాధుల పట్ల పెంపకందారులు నిర్లక్ష్యం చేయవద్దని చెప్పారు. కార్యక్రమంలో మండల పశు అధికారి దేవేందర్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో రుణపడి ఉంటామని డ్వాక్రా మహిళలు అన్నారు. మండలంలోని జంగంపల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డికి చిత్రపటానికి డ్వాక్రా మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. మహిళల కోసం మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నారని తెలిపారు. వడ్డీ లేని రుణాలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# చిన్న గూడూర్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులుగా గుగులోతు లక్ష్మణ్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్న గూడూర్ బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా బాబోజి తండా పగిడిపల్లి గ్రామపంచాయతీ తండా వాసి అయిన లక్ష్మణ్ నాయక్ చిన్న గూడూరు మండల పార్టీ అధ్యక్షునిగా, బిజెపి జిల్లా అధ్యక్షులు వైవి రావు నియమించడం జరిగింది. గుగులోతు లక్ష్మణ్ నాయక్ గత పది సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని అన్ని కార్యక్రమం నిర్వహించారు తను చేసిన పనులను బట్టి పార్టీ గుర్తించి మండల అధ్యక్షుడు ఇవ్వడం జరిగింది ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు వైవి రావు జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, మోసంగి మురళి, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# మాదిగ సదస్సును జయప్రదం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

ఎస్సీ వర్గీకరణకై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సంక్షేమ సకల అభివృద్ధి కొరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే మాదిగ, మాదిగ ఉపకులాల సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శని వారం బోధన్ పట్టణంలోని వీరేశలింగం పార్కులో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం ఏర్పాటు చేసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బెల్లడిగే సుధాకర్, పట్టణ ఇంచార్జ్ వీరపురం పోశెట్టి, కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లెపూ రమణ, మండల నాయకులు పెరవల్లి హృదయ రంజన్, అధికార ప్రతినిధి సురేష్, ఉపాధ్యక్షులు ప్రవీణ్, బోధన్ నియోజకవర్గ నాయకులు నాగురావ్, నర్సింలు, సతీష్ తదితరులు ఉన్నారు.

TIMES OF VARTHA (17-03-24)f_times of varha main (13-2).qxd 3/17/2024 6:49 AM Page 5



# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**ప్రతి జిల్లాలో ఫిర్యాదుల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**పార్లమెంటు ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మార్గనిర్దేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డీజీపీ రవిగుప్తా ఇతర రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.., భారత ఎన్నికల కమిషన్ పార్లమెంటు ఎన్నికలు - 2024 షెడ్యూల్ విడుదల చేసిందని, దీంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డిం గులు, నాయకుల ఫోటోలు, వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు, నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యే లోపు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ, తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎంసీఎంసీ పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో దివ్యాంగ ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సేకరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్, ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని, మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ లో అన్ని అంశాలు నింపారో లేదో చెక్ చేసుకోవాలని, నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు రాతపూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనీ ఐపీఎస్ చైతన్య, ఆర్డీఓలు, డీసీపీ లు, ఏసీపీ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నోవా లైఫ్ ఆసుపత్రిలో రోబోటిక్ సేవలు ప్రారంభించిన హీరోయిన్ రాశి ఖన్నా

**మెరుగైన వైద్య సేవలు ఇక నుంచి నిజామాబాద్ లోనే**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నోవా లైఫ్ ఆసుపత్రిలో రోబోటిక్ సర్జరీ సేవలను సినీ హీరోయిన్ రాశీ ఖన్నా ప్రారంభించారు. నిజామాబాద్ నగరంలో అందుబాటులో వచ్చిందని ఆస్పత్రి యాజమాన్యం డాక్టర్ నవీన్ మాలు, డాక్టర్ దీపా మాలు అన్నారు. సరస్వతి నగర్ లో ఉన్న నోవా లైఫ్ హాస్పిటల్ నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా అత్యాధునిక పరికరాలైన నీ రీప్లేస్మెంట్, హిప్ రీప్లేస్మెంట్ ఆపరేషన్ చేసేందుకు ఆపరేషన్ల పరికరాన్ని ( రోబోటిక్) ముఖ్య అతిథిగా సినీ ఫేమ్ హీరోయిన్ రాశీ ఖన్నా హాజరై అట్టహాసంగా ప్రారంభించారు. హీరోయిన్ ను చూసేందుకు అభిమానులు పోటీపడ్డారు. సెల్ఫీలతో సందడి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నవిన్ మాలు మాట్లాడుతూ.. ఉత్తర తెలంగాణలో నూతన అత్యాధునికమైన టెక్నాలజీ, మహానగరాలకు దీటుగా నిజామాబాద్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. నిజామాబాద్ జిల్లాతో పాటు సరిహద్దు జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తీసుకురావడం సంతోషకరంగా ఉందని అన్నారు. మోకాళ్ళ చిప్పల ఆపరేషన్లకు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఆ వైద్యన్ని జిల్లా ప్రజలకు తీసుకురావడం ఆనందంగా ఉందని అన్నారు. రోబోటిక్ నీ రీప్లేస్మెంట్ తో తక్కువగా పెయిన్ ఉంటుందని, రోబోటిక్ తో జై శ్రీరామ్ నాణ్యమైన వైద్యం అందించవచ్చని, పేషెంట్ తొందరగా కోలుకునే అవకాశం ఉంటుందని, ఈ ఆపరేషన్ చేసుకున్న వారికి ఎక్కువగా మన్నిక ఉంటుందని అన్నారు. రాశీ ఖన్నా హాయ్ నిజామాబాద్ అని పలకరించడంతో నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఎగబడ్డారు. యాజమాన్యం ఆమె ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రి ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, డాక్టర్ ఆకుల విశాల్, ఆయా ఆసుపత్రిల డాక్టర్లు, వివిధ సంస్థల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మేధావులు, ప్రజాస్వాములు కలిసి రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి పూనుకున్నారు

**ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి కన్వీనర్ డాక్టర్ రవీంద్రనాథ్ సూరి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రజాస్వామ్య విలువలు, లౌకిక సూత్రాలకు కట్టుబడి శాంతి, సామరస్యం, సమానత్వాన్ని కాపాడటానికి ఆవిర్భవించిన పౌర సమాజ సంస్థ ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి అని, భావ సారూప్యత కలిగిన మేధావులు, ప్రజాస్వామ్య వాదులు కలిసి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి పూనుకోవడం జరిగిందని సమితి కన్వీనర్ డాక్టర్ సూరి అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత భాషల పరంగా విద్వేషాలు రెచ్చగొట్టే వాళ్లకు ఓటు ద్వారా సరైన గుణపాఠం చెప్పాలన్నారు. మతాలకు అతీతంగా ముస్లింలు, హిందువులు, క్రైస్తవులు లౌకిక స్ఫూర్తితో సహజీవనం చేస్తున్న దేశములో మెజార్టీ,మైనార్టీ ల పేరుతో మతోన్మాదాన్ని రెచ్చగొట్టే పార్టీలు, నాయకుల పట్ల ప్రజలు జాగరూకతతో ఉండాలని సమితి నాయకులు నర్రా రామారావు, గైని గంగారాం, జహీర్ బాయ్, షేక్ హుస్సేన్, పులి జైపాల్, కోయెడి నర్సింలు, భాస్కర్ పిలుపునిచ్చారు. సిద్దిరాంలు, అన్వర్ ఖాన్, ఆనంద్ తది తరులు పాల్గొన్నారు

# బిఆరెస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామానికి చెందిన పలువురు బిఆరెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే సమక్షంలో గ్రామానికి చెందిన నగేష్ అబ్దుల్ ఖాదిర్ ఆసిఫ్, మోయిన్ తో పాటు 15మంది బిఆరెస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు థాహెర్ బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో భారీగా కురిసిన అకాల వర్షం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





గతవారం రోజుల నుంచి ఎండలు మండిపోతున్నాయి. దీంతో చలికాలానికి కాలం చెల్లిపోయి, ఎండకాలం మొదలైందని అంతా అనుకొన్నారు. అయితే ఇప్పుడు వెరైటీగా ఎండకాలం ప్రారంభంలోనే అకారణంగా అకాల వర్షాలు ఎంట్రీ ఇచ్చాయి. ఎడపల్లి మండలంలో పలు గ్రామాల్లో కురిసిన ఈఅకాల వర్షాలతో రైతులు బెంబేలెత్తి పోతున్నారు. ఉదయం ఉక్కపోతతో ఎండగా ఉండగా సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆకాశమంత మేఘా వృతమై ఉండడంతో వాతావరణం చల్లగా మారింది. రాత్రికి ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. సుమారు గంటపాటు కురిసిన ఈవర్షంతో రైతుల్లో ఆందోళ న నెలకొంది. కొంతమంది రైతులకు సంబంధించిన వరిపంట మరో వారం రోజుల్లో కోతకు రాగా ఈఅకాల వర్షం కారణంగా పంటలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలావుండగా ఉక్కపోతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జనాలు మాత్రం చల్లని వాతావరణానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 125 ఏళ్ల తాబేలు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ జూ లో 125 ఏళ్ల వయస్సు గల రాక్షసుడు అనే మగ తాబేలు శనివారం ప్రా ణాలు విడిచింది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా పది రో జులుగా ఎలాంటి ఆహారం తీసుకోవ టం లేదని జూ అధికారులు తెలిపారు. 1963లో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ నుంచి ఈ తాబేలును జూపార్కుకు తరలించగా అప్పటి నుంచి ఇక్కడే ఉ ంది. తాబేలు మృతి చెందటంతో ఇన్నేళ్లపాటు దానికి సేవలు చేసిన వారు భావోద్వేనికి గురవుతున్నారు. కాగా తాబేళ్ల జీవితకాలం 80 సంవత్సరాల నుంచి 150 సంవత్సరాలు ఉ ంటుంది.



# వచ్చేది ఎలక్ట్రికల్ వెహికల్స్ ట్రెండ్

**నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ



రానున్నది అంతా విద్యుత్ వాహనాల యుగమే అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం నాందేవ్ వాడలోని ఏర్పాటు చేసిన శంకర్ మోటార్స్ షోరూం ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. భవిష్యత్తు అంతా విద్యుత్ వాహనాలదేనని విద్యుత్ వాహనాల షోరూంలో ప్రారంభించిన మాస్టర్ శంకర్ను అభినందించారు. విద్యుత్ వాహనాల వల్ల కాలుష్యం తగ్గి పర్యావరణానికి హితం జరుగుతుందన్నారు. పర్యావారాన్ని రక్షించడం కోసం ప్రతి ఒక్కరూ విద్యుత్ వాహనాలను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎందుకు సహాయ సహకారాలు అందిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు స్రవంతి రెడ్డి, మాస్టర్ శంకర్ లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, మధు, తదితరులు పాల్గొన్నారు

# అర్హులకు కళ్యాణాలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కార్యాలయములో సోమవారం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, శాదిముబారక్ చెక్కుల పపిణి కార్యక్రమము చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అథితులుగా జిల్లాపరిషద్ ఛైర్మెన్ దాదన్నగారు విఠల్ రావు, ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్లే పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం, హర్హులైన పేద కుటుంబాల తలితండ్రులు తమపిల్లలకు కళ్యాణం జరిపిస్తే, ఆడపిల్లల తలితండ్రులకు పెండ్లిబారం కొంతైనా తగ్గించేవిదంగ 100116 రూపాయలు అందిస్తున్నదని అన్నారు. ప్రజలు పార్టీలకు అతితంగాయుండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో వీరితోపాటు ఎంపీపీ మాస్తప్రభాకర్,ఎం ఆర్ ఓ షబ్బీర్, ఎం డి ఓ శ్రీమతి క్రాంతి, ఆర్ ఐ షఫీ,ఎంపీటీసీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, కార్పొరేటర్ 2 రాయిసింగ్,మండల ఎంపీటీసీ ల అధ్యక్షులు మంతెన సత్యనారాయణ,బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు.

# బాంబే నర్సింగ్ హోమ్‌లో 30 ఏళ్లుగా వైద్య సేవలు అందించడం అమోఘం

**పేదవారికి ఉచితంగా సేవలందిస్తూ ప్రజాదరణ పొందుతున్న బాంబే నర్సింగ్ హోమ్**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లా వైద్య రంగంలో 30 ఏళ్లుగా నిరంతరాయంగా వైద్య సేవలు అందిస్తూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు ఉచితంగా సేవలు అందిస్తున్నారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దండాల సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తా వద్ద బాంబే నర్సింగ్ హోమ్ ను అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అత్యాధునిక పరికరాలు ఏర్పాటుచేసి ఆధునికరించడంతో మరెన్నో సేవలు ఇకనుంచి అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఇప్పటి నుంచి ఆసుపత్రిలో డెంటల్ సేవలు అందుబాటులో కి రానున్నట్లు తెలపడం అభినందనీయమన్నారు. ఆస్పత్రి యాజమాన్యం డాక్టర్ టి. నరేంద్ర, డాక్టర్ శాంతన్ రావు మాట్లాడుతూ... నగర ప్రజలకు డెంటల్ సౌకర్యం అందుబాటులో అందుబాటులోకి వచ్చిందని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, డాక్టర్ ఆకుల విశాల్, డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ కామిని, డాక్టర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
17-03-2024


# సిఎస్ఐ జూనియర్ కాలేజ్ లీజ్ కు తీసుకుంటే ముప్పే

**సిఎస్ఐ ట్రస్ట్ కు సంబంధించిన వాటిని లీజ్ కు ఇవ్వడానికి ససేమిరా ఒప్పుకోము**

**సిఎస్ఐ ఇంటర్, డిగ్రీ కళాశాల, డిచ్పల్లిలోని సిఎంసి మెడికల్ కళాశాలలను లీజ్ ఇవ్వడానికి వారికి ఎలాంటి హక్కు లేదు**

**అడ్డుకునేందుకు దేనికైనా వెనకాడబోము**

**చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్ ముక్తకంఠంతో హెచ్చరిక**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ ప్రాంతంలో గల సిఎస్ఐ జూనియర్ కాలేజ్ ను లీజు పద్ధతిలో తీసుకునేందుకు ముందుకు వచ్చేవారికి ముప్పు తప్పదని చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్ బృందం హెచ్చరించింది. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మెదక్ అధ్యక్ష మండల పరిధిలోని సి ఎస్ ఐ కళాశాల ప్రాంగణం లీజ్ కు ఇవ్వడానికి ససేమేరా ఒప్పుకోమని చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్ బాధ్యులు అన్నారు. శనివారం అర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాస్టరేట్ బోర్డ్ కన్వీనర్ దేవి నవీన్ మాట్లాడుతూ... నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ ప్రాంతంలో గల సి ఎస్ ఐ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఎందరో విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదిగారన్నారు. మెదక్ అధ్యక్ష మండలి అని చెప్పుకునే వారు కొందరు డిసెంబర్ 30 ఎలక్షన్ లో ఎన్నికైన వారు ఉండగా ఇల్లీగల్ కమిటీ జనవరిలో మరో ఎలక్షన్ నిర్వహించి కొందరు స్థలాలను లీజ్ కు ఇస్తూ అన్యాయాలకు అక్రమాలకు పాల్పడుతున్నరని అన్నారు. ఈ విద్య సంస్థల స్థలాలను లీజ్ కు గాని అమ్మకానికి గాని ఇవ్వటం ఎవరికి అర్హత లేదని అన్నారు. ఒకవేళ లీజ్ తీసుకున్నా మీరు నష్టపోతారని సూచించారు. కోర్టు తగాదాలు ఉన్న కారణంగా ఇట్టి స్థలాలను లీగల్ గా లీజ్ కు ఇచ్చే అవకాశం ఎంత మాత్రము లేదని, డిచ్ పల్లిలో ఉన్న మెడికల్ కలశాలను సైతం లీజ్ ఇచ్చి వారి స్వలాభం పొందాలని కొందరు చూస్తున్నారని అన్నారు. ఇది ప్రజలకు సేవ చేయడం కోసం, సేవ అందించడం కోసం ఈ స్టలాలను ఏర్పాటు చేశారని, ఇది సంఘానికి తప్ప వేరే ఎవ్వరికీ దీనిపై రైట్స్ లేవని, అమ్మే అధికారం కూడా లేదని అన్నారు. ఎన్నికైన వారు మినిస్ట్రీ కి సంబంధించిన పనులు మాత్రమే చేయాలని కానీ దానికి విరుద్ధంగా లీజులకు ఇస్తూ అన్యాయాలకు అక్రమాలకు పాల్పలుకుతున్నారని అన్నారు. లీజ్ తీసుకున్న వారు ఇచ్చిన డబ్బులు నష్టపోతారని ఈ సందర్భంగా హెచ్చరించారు. డిచ్ పల్లి మెడికల్ కాలేజీ, ఇంటర్ కాలేజీ ని లీజ్ ఇస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందనీ దీనిని అడ్డుకుంటామని గుర్తు చేశారు. ట్రస్ట్ ప్రాపర్టీని ఎవరు కొనడానికి, అమ్మడానికి అర్హత లేదని ఎవరు అర్హులు లేరని అన్నారు. అయితే వారి హోదాలు ఒకటైతే వారు వ్యవహరించే విధానం మరొక విధంగా ఉందని వారు తప్పుపట్టారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ రంగం ఏలుతున్న నేటి రోజుల్లో సీఎస్ఐ ట్రస్ట్ భూములను ఆస్తులను సైతం అదే పద్ధతిలో వాడుకోవడం దౌర్భాగ్యం అన్నారు. కొత్త విద్య సాగర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సి ఎస్ ఐ జూనియర్, డిగ్రీ కళాశాల, డిచ్ పల్లి మెడికల్ కలశాల ఎంతో సేవలు అందించాయని, 1963లో సి ఎస్ ఐ అధీనంలోకి తీసుకొన్న ట్రస్ట్ లోకి తీసుకున్న ఏ స్థలాన్ని అయిన లీజ్ ఇవ్వడానికి లేదని, 1990 తరువాత ట్రస్ట్ మెదక్ డయాసిస్ ఆఫ్ ఎడ్యుకేషన్ సొసైటీ అక్రమంగా అప్పగించడం జరిగిందన్నారు. అక్కడ 1998 నుంచి ఇప్పటి వరకు మార్పులు చేర్పులు చేయకుండా కొందరు అక్రమంగా అధికారం చెలయిస్తున్నారన్నారు. అడ్మినిస్టేటర్ ఉన్న వ్యక్తి ఆక్రమాలు చేస్తున్నారని, రికగ్నైజేషన్ లేని ట్రస్ట్ ద్వారా మెదక్ సొసైటీ పై అక్రమాలు చేస్తున్న వారిపై, చీఫ్ సెక్రటరీకి,జిల్లా కలెక్టర్ కు, ఇంటర్మీడియట్ అధికారికి ఫిర్యాదు అందజేసి, వీరిపై చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. ఈ సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలవనున్నట్లు తెలిపారు. తప్పుడు పనులు చేసిన వారికి సంఘానికి అన్యాయం చేసే వారిపై క్రిమినల్ కేసులు వేస్తామని హెచ్చరించారు. లీజ్ ఇవ్వడానికి మీ దగ్గర జీ పి ఏ డాక్యుమెంట్ ఉందో చూపించాలని అన్నారు.లింగాల సునీల్ కుమార్ మాట్లాడుతూ.. సి ఎస్ ఐ ఆస్తులపై అక్రమాలకు పాల్పడుతూ లీజ్ ఇస్తూ అధిపతి పద్మారావు అనే వ్యక్తి కావాలనే తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశ్యంతో కుట్రలు చేస్తున్నారన్నారు. ఇంతకు ముందు పదేళ్ల క్రితం సి ఎస్ ఐ చర్చ్ ప్రాంగణం లీజ్ ఇవ్వాలని చూశారని అది ఇప్పటికీ కేసు నడుస్తుందని అన్నారు. సి ఎస్ ఐ కళాశాల ఆస్తులను ఇకపై కూడా లీజ్ కు ఇవ్వాలని చూస్తే ఇక మీ ఆటలు సాగనివ్వమని అన్నారు. ఒక వేళ లిజ్ కు ఇవ్వాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని, వారిపై ఎంతవరకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇవన్నీ తెలిసినా లీజ్ తీసుకుంటే తప్పకుండా నష్టపోతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో పెద్ది దేవ సహాయం, తిట్ల అనిల్ రాజ్, గైని దేవదాస్, సాంసంగ్, మట్ట అనంతరావు, దార యోసేఫ్, బాబీ ప్రసాద్, అయిత రవి, లింగాల సునీల్ పాల్గొన్నారు.

# ఈటెలను భారీ మెజార్టీ తో గెలిపించుకుందాం : వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**మల్కాజిగిరి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేద్దాం... రాజేశ్వర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి




కూకట్ పల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ లోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ా% మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా ఈటెల రాజేందర్ ని ప్రకటించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. కార్యకర్త స్థాయి నుంచి ఇక్కడిదాకా వచ్చిన ఘనత ఈటెల రాజేందర్ కే దక్కుతుందని అన్నారు. వెలబడబోయే ఎన్నికల నోటిఫికేషన్ సంబంధించి ఈ రెండు నెలల పాటు ప్రతి ఒక్కరు ఈటెల రాజేందర్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసారి మల్కాజిగిరి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాధవరం కాంతారావు, నాయినేని సూర్యప్రకాశ్ రావు, శ్రీకర్ రావు, రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రెడ్డి సంఘాలు..

**ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం రెడ్డి సంఘం నాయకులు..**



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

తెలంగాణ ముఖ్యమంత్రి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై రెడ్డి సోదరులలో హర్షం వ్యక్తమవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుకు కృతజ్ఞతగా కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట వై జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మన ప్రియతమా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ లక్ష్యంగా ప్రియతమ నాయకులు మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు ప్రతికూలంలోనూ ధనవంతులు ఉన్నట్లే పేదవారు ఉంటారని వారికి న్యాయం చేయాలని కోణంతో ప్రతి కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి తద్వారా ఆయా కులాల్లోని పేదలు లబ్ధి పొందేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తెలంగాణ స్టేట్ మహిళ అధ్యక్షురాలు పుష్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సేరి సతీష్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గున్నాల అనిల్ రెడ్డి రెడ్డి ఐక్యవేదిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి నాగిరెడ్డి, బాలనగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి ,బలవంత రెడ్డి, రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి ,జగదీశ్వర్ రెడ్డి, పులి శివకుమార్ గౌడ్, పులి శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్



మాక్లూర్ మండలములోని మదన్,పల్లి మరియు ముత్తంపల్లి గ్రామాలలో, పశువైద్య మరియు పశు సంవర్ధకాశాఖ ఆధ్వర్యములో, శనివారం మండల పశువైద్యాదికారులు డాక్టర్ కిరణ్ పాండే, మరియు డాక్టర్ ఉమామ సహెర్, పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు వేశారు.వీరు వారి సిబ్బందితో కలిసి పాడి రైతుల దగ్గరకు వెళ్లి, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలు, విని యోగం చరసుకోవాలని, పశువులు ఈ వ్యాధిబారినపడితే పాడి రైతులకు కలిగే నష్టం గురించి వివరించారు. గ్రామాలలో ప్రతి పాడిరైతు పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు వేయిం చుకునే విధంగా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమములో, పశువైద్యడాక్టర్లతో పాటు సిబ్బంది టి వినిత వి ఎల్ ఓ, అహ్మద్ పాషా వి ఎ, శ్రీనివాస్, గంగాధర్, లక్ష్మి,పుష్ప, మహేశ్వరీ,మరియు పాడిరైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**ఘనంగా స్వ పరిపాలన దినోత్సవం**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల పరిధిలోని గుడితండ లోని ప్రాథమిక పాఠశాల రాజ తండ నందు స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా విద్యాబోధన చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గోసుల వెంకన్న గారు మాట్లాడుతూ సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యత చాలా గొప్పదన్నారు. ప్రతి విద్యార్థి యొక్క భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మించబడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఇష్టపడి పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. కలెక్టర్ గా జీ.తూనిగ, డీఈఓగా జీ.రూప, ఎంఈఓ గా జి తులసి ప్రధానోపాధ్యాయులుగా జి రాజేంద్రప్రసాద్ , ఉపాధ్యాయులుగా జి మోనిత, జి. లాస్య మరియు జి. సుశాంత్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గోసుల వెంకన్న, సహోపాధ్యాయులు శ్రీ గన్న ప్రసాద్, అంగన్వాడీ టీచర్ గుగులోతు రజిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త – జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ పరిధిలోని పడమటి తండా గ్రామానికి చెందిన ఆంగోతు శ్రీను నాయక్ బేబీల కుమార్తె వసంత సుమన్ ల వివాహానికి తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్యఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు తాడోజు ఆచారి, ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ జైపాల్ నాయక్,జాజిరెడ్డిగూడెం మండల ఆరాధ్య ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్,మండల యూత్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్,గుగులోత్ నారాయణ,ఆంగోతు అనిల్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్టియూ యూనివర్సిటీలో భోజనశాలను ప్రారంభించిన వైస్ ఛాన్స్ లర్ కట్టా నర్సింహా రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

జె ఎన్ టి యూ యూనివర్సిటీ లో పీజీ విద్యార్థులు లకు ఉత్తమ సౌకర్యాలతో కూడిన భోజన శాలను యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ కట్టా నర్సింహా రెడ్డి నేడు ప్రారంభం చేశారు. విద్యార్థులుల సౌకర్యాలు దృష్టిలో ఉంచుకోని పీజీ మహిళా విద్యార్థుల కొరకు డైనింగ్ హాల్ ప్రారంభం చేశారు. జె ఎన్ టి యూ యూనివర్సిటీ లో పీజీ విద్యార్థులు లకు ఉత్తమ, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన భోజన శాలను యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ కట్టా నర్సింహా రెడ్డి నేడు ప్రారంభం చేశాను. విద్యార్థులు ల సౌకర్యాలు దృష్టిలో ఉంచుకోని పీజీ మహిళా విద్యార్థుల కొరకు డైనింగ్ హాల్ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమానికి రెక్టార్ డా. కె. విజయ కుమార్ రెడ్డి , డా. కె. వేంకటేశ్వరరావు, చీఫ్ ఇంజనీర్ డా వెంకటేశ్వర రెడ్డి, పలువరు డైరెక్టర్స్, కాలేజ్ ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్ డా అ. ఉమా, విద్యార్థులు పాలుగొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేలు

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సుమారు కోటి రూపాయల వ్యయంతో అంబేద్కర్ భవన నిర్మాణం ఏర్పాటు చేశా రు. సర్వంగ సర్వంగ సుందరంగా ప్రత్యేకంగా అంబేద్కర్ భవనం ఏర్పాటు చేశారు. శనివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మార్వో,ఎంపీడీవో, పంచాయతీరాజ్ ఏఈ, దళిత సంఘాల నాయకులు, సూర్యాపేట జిల్లాలోని పలువురు రాజకీయ నాయకులు హాజరు అయ్యారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

టైమ్స్ అఫ్ వార్త – జాజిరెడ్డిగూడెం



జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లి గ్రామానికి చెందిన గద్దగూటి జానయ్య, విగ్నేష్ టిప్పర్ ఢీకొని ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. జానయ్య కుటుంబానికి వేస్టేజ్ కుటుంబ సభ్యుల తరపున 77,070 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ సుల్తాన్,యు ఎస్ డి కిరణ్,యు సి డి విజయ్ క్రౌన్, భవాని,సతీష్ సిల్వర్, శ్రీను సిల్వర్, వెంకటేష్ సిల్వర్, వెంకటేశ్వర్లు సిల్వర్,లింగంపల్లి సైదులు,శ్రీను తదితరులు ఉన్నారు.

TIMES OF VARTHA (17-03-24)f_times of varha main (13-2).qxd 3/17/2024 6:49 AM Page 7



## ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి : బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రభుత్వ పాఠశాలలు పేదలకోసమే కాదని ప్రతీ ఒక్కరి కోసమని,ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో గ్రామానికి చెందిన ఎదమకంటి కృష్ణారెడ్డి అనే ఎన్ఆర్ఐ సహకారంతో ఏర్పాటు చేసిన గణిత ప్రయోగశాలను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు.ల్యాబ్ లోని గణితానికి సంబంధించిన వస్తువులను పరిశీలించారు. వాటి పనితీరు, వస్తువులతో గణితంను ఎలా బోధిస్తారో సంబంధిత ఉపాధ్యాయులు వివరించారు.గణిత బోధనా వస్తువులతో ఎలాంటి లాభముంటుందో వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసించి అమెరికాలో స్థిరపడ్డ కృష్ణా రెడ్డి తన పుట్టిన ఊరును తాను చదువుకున్న పాఠశాలను మరవకుండా రూ.80వేలతో గణిత ప్రయోగ శాలను ఏర్పాటు చేయడం అభినంద నీయమని, ప్రస్తుత కాలంలో జనాలు బిజీగా మారారని ఎవరికి ఒక్కరూపాయి సహాయం చేయలేని స్థితిలో ఉన్నారని అన్నారు.అలాంటిది ఓయువకుడు రూ80 వేలతో విద్యార్థులు గణితాన్ని సులువుగా నేర్చుకొనేందుకు వీలుగా ల్యాబ్ ను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహించి సన్మానం చేయాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చిందని, కొత్త టెక్నాలజీ తో టాయిలెట్స్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి నైపుణ్యమున్న ఉపాధ్యాయులు ఉండగా ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలను పంపి ఆర్థికంగా ఇబ్బందుల పాలు కావొద్దన్నారు.గత ప్రభుత్వం వైఫల్యం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ పాలనలో అలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. పాఠశాలలో టాయిలెట్స్, బోరు వేయిస్తామని హామీ ఇచ్చారు. తాగడానికి నీటి నిల్వకోసం 500 లీటర్ల సామర్థ్యం కల ఓ నీటి ట్యాంక్ ను అందజేస్తామన్నారు.రాబోయే విద్యాసంవత్సరంలో స్కూల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు, సంఖ్య పెరిగితే మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రతీ ఒక్కరూ కృష్ణారెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత విద్యాభ్యాసం పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించకపోతే కరెంట్ సబ్సిడీ, పెన్షన్లు బంద్ చేస్తామన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఆరు హామీలను తమ ప్రభుత్వ హయాంలో 100రోజుల్లోనే ప్రారంభించామని చెప్పారు.అనంతరం ల్యాబ్ దాత కృష్ణారెడ్డి తల్లిదండ్రులను శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, జిల్లా నాయకులు థాహెర్ బిన్ హందాన్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితయాదవ్, మాజీ సర్పంచులు, సొసైటీ చైర్మన్లు పోల మల్కారెడ్డి, నారాయణ, పిస్కా గంగప్రసాద్,నాయకులు ఈరంటీ లింగం,సాయిరెడ్డి,ఎల్లయ్యయాదవ్, కామప్ప, సుభాష్, నీరడి రవికుమార్, బలరాం,తోటరాజశేఖర్, హెడ్మాస్టర్ పురాణం రమేష్ ,ఉపాధ్యాయులు సురేంధేర్, సాయిలు, రాధ, సరితా, స్రవంతి, దేవిదాస్, రామ్ మోహన్, సురేంధేర్ గౌడ్, అర్జున్ సింగ్, జ్యోతి, రమేష్ పార్టీ కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## నడి ఊర్ల హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



బోధన్ పట్టణంలోని చావిడి వద్ద నడి ఊర్ల హనుమాన్ ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకొని తెల్లవారు జామునుండి భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమలపాకులతో విశేషంగా అలంకరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఉదయ్ శర్మ మాట్లాడుతూ నడి ఊర్ల హనుమాన్ మందిరంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు, దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యమానికి సహకరించాలని కోరారు. అన్నదానం చేయాలనుకునే భక్తులు ఆలయంలో సంప్రదించాలని సూచించారు.

## ఊరెల్లి వచ్చేసరికి దోపిడీకి గురైన ఇల్లు

### 5గ్రాముల బంగారం, 12తులాల వెండి, రూ.40 వేల నగదు మాయం





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామములో ఓ కుటుంబం ఊరెల్లి వచ్చేసరికి ఇల్లు దోపిడీకి గురైన సంఘటన రాయపర్తి పోలిస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం... మైలారం గ్రామానికి చెందిన మనుబోతుల ఐలయ్య తన ఇంట్లోని బీరువాలో 5గ్రాముల బంగారం, 12తులాల వెండి, రూ.40వేల రూపాయల నగదును దాచిపెట్టి, వేరే గ్రామానికి వెళ్ళాడు. శనివారం ఇంటికి వచ్చి చూడగా బంగారం, వెండి, నగదు చోరీకి గురైనట్లు సిఐ సూర్యప్రకాష్ తెలిపారు. క్లూస్ టీం అధికారులు చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. బాధితుడు ఐలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో యాదవులకు ప్రతి రాజకీయ పార్టీ మూడు సీట్లు కేటాయించాలి

### విద్య ఉద్యోగ ఆర్థిక రంగాలలో యాదవులకు వాటా పెంచాలి

### గొల్ల,కురుమలకు విడివిడిగా రాష్ట్ర కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

### గొర్రెల పెంపకం దారులు గత ప్రభుత్వానికి అందజేసిన 350 కోట్ల రూపాయల బీడీలను సంఘ సభ్యులకు వాపస్ చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని ప్రతి రాజకీయ పార్టీ యాదవులకు మూడు పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని రాష్ట్ర యాదవుల విద్యావంతుల వేదిక అధ్యక్షులు చలకాని వెంకట్ ఎక్కడ యాదవ్ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాల్లో ని ఎల్లమ్మ గుడి ఫంక్షన్ హాల్ లో యాదవ విద్యా వేదిక ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటరీ స్థాయి యాదవుల సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట యాదవ్ మాట్లాడుతూ, దశాబ్దాల తరబడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రస్థాయిలో కుల గణన చేపట్టక పోవడంతో యాదవులకు రాజకీయంగా లబ్ధి చేకూర్చడంలేదని వాపోయారు. అదేవిధంగా విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో యాదవులకు దక్కాల్సిన వాట దక్కకపోవడంతో ఆర్థికంగా వెనక బడిపోయి పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే క్యాబినెట్ మంత్రివర్గ సమీకరణలో కూడా యాదవులకు సముచిత స్థానం కల్పించక పోవడంతో వారు రాజకీయంగా వెనుకబడి పోతున్నారని ఆయన అవేదన వ్యక్త పరుచినారు.. ప్రతి నియోజకవర్గంలో సుమారు 25 000 మంది యాదవ్ కుటుంబం కలిగిన ఉన్నారని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే నామినేటెడ్ పదవులలో దామాషా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రఖ్యాతి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో అన్నదానం కార్యక్రమం చేపట్టేందుకు యాదవ సంఘా బిల్డింగ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు ఉన్న విధంగా వాటినీ యధావిధిగా కొనసాగించాలని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇ డబ్ల్యూ సి రిజర్వేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా విద్యావంతుల వేదిక జిల్ల అదక్షుడు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని ఆయన వివరించారు. గత రాష్ట్ర ప్రభుత్వం యాదవుల ఆర్థికంగా ఉపాధి పొందేందుకు గొర్రెలను కొనుగోలు చేసేందుకు రుణాలు మంజూరు చేసేదని, ఆ ప్రస్తుతం ఈ ప్రభుత్వం అటువంటి సౌకర్యాన్ని కల్పించాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు వేల్పుల యాద మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం గొర్రెల కొనుగోలు కోసం రాష్ట్రస్థాయి యాదవ్ సంఘాల నుండి 80 వేల మంది యాదవ గొర్రెల పెంపకం దారుల సంఘాల సభ్యులు సుమారు 350 కోట్ల రూపాయలు విలువ చేసే బీడీలను అందజేశామని, అయితే కథ టిఆర్ఎస్ ప్రభుత్వం తాము చెల్లించిన బీడీలకు కనుగుణంగా గొర్రెలు కొని సంఘాల సభ్యులకు ఇవ్వలేదని, తాము అందజేసిన డిడిలను మొత్తాలను సంఘాల సభ్యులకు నేటికీ వాపసు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం యాదవ సంఘాల సభ్యులు గత ప్రభుత్వ హాయంలో అందజేసిన 350 కోట్ల విలువ చేసే డిడిలను తిరిగి ఆయా సభ్యులకు ఇవ్వాలని, లేనియెడల యాదవ సంఘాల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో గొర్రెలను కొనుగోలు చేసి యాదవ సంఘాల సభ్యులకు అందజేయాలని వేల్పుల యాద మల్లయ్య యాదవ్ ప్రభుత్వంతో కోరారు. కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గం, గౌరవ సలహాదారు బేరి రామచందర్ యాదవ్ , రాష్ట్ర కార్యదర్శి సతీష్ యాదవ సిద్దిపేట గొల్ల కపర్ల సంఘం అధ్యక్షులు శ్రీహరి యాదవ్, జనగామ జిల్లా అధ్యక్షులు పాండు కృష్ణ యాదవ్, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, జిల్లా విద్యా వేదిక గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ వడిషేర్ల కృష్ణ యాదవ్,జిల్లా నాయకులు రాసాల దత్తు యాదవ్, ముక్కామల దుర్గయ్య యాదవ, కార్యదర్శి శెట్టి రాములు ,పాత సింహాద్రి యాదవ్ పడమటి సోమవారం సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్, మండల అధ్యక్షులు నరేష్ యాదవ్ సాయి యాదవ్ గోగు వెంకటేశ్ యాదవ్ దొండ శ్రీశైలం యాదవ్ నరేష్ యాదవ్ లొడంగి మల్లేష్ యాదవ్ మరియు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన సర్పంచులు,వార్డ్ మెంబర్లు యాదవ కుల పెద్దలు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో ఎదగాలి





### ఇల్లంద మహిళలు స్త్రీ శక్తిని చాటాలి

### వర్ధన్నపేట జెడ్పిటిసి మార్గం బిక్షపతి


టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

ఇల్లంద మహిళలు సెర్ప్ సిబ్బంది సలహాలు సూచనల మేరకు వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించి స్త్రీ శక్తిని దేశవ్యాప్తంగా చాటాలని వర్ధన్నపేట జెడ్పిటిసి మార్గం బిక్షపతి అన్నారు. శనివారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో గంగ, తుంగభద్ర గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ఈనెల 14న డిఆర్డిఏ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో డిఆర్డిఓ కౌసల్యదేవి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఎంటర్ప్రైనేర్ గా అవార్డును స్వీకరించిన కవితకు పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జడ్పిటిసి మార్గం బిక్షపతి మాట్లాడుతూ...గతంలో ఇల్లంద మహిళ కొంగ రజితకు రాష్ట్రస్థాయిలో స్త్రీ శక్తి అవార్డు దక్కిందని అంతేకాకుండా ఇక్కడి మహిళలకు వరుస అవార్డులు రావడానికి సిసి కొమురయ్య ప్రత్యేక కృషి చేస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి సాధించి వర్ధన్నపేట మండలాన్ని జిల్లా, రాష్ట్రస్థాయిలో తగిన గుర్తింపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ గోలి కొమురయ్య, మాజీ సర్పంచ్ తూళ్ళ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి రామారావు, మాజీ చైర్మన్ చిలువేరు కుమారస్వామి, గంగ, తుంగభద్ర, కావేరి వివో ప్రతినిధులు బొంతల మౌనిక, స్వప్న, సుమలత, మాధవి, వివోఏలు ఆకుల స్రవంతి, రమ్య, కత్తి స్రవంతి, రెండు వివోల స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమం..

### మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేయడంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర ఉందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి, ఆయన రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్సీ కవితను కావాలనే ఎన్నికల ముందు అరెస్ట్ చేసి, బీఆర్ఎస్ ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పోందాలనే బీజేపీ, కాంగ్రెస్ అరెస్ట్ డ్రామాలు అడుతున్నయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు అవుతున్నా....ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎర్రబెల్లి విమర్శించారు. కెసిఆర్ ఇచ్చిన విద్యుత్, నీళ్లు, రైతుబంధు, రైతు బీమా తప్ప, కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. కొంత మంది నాయకులు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఇతర పార్టీలకు పోతున్నారన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని, ఏ ఇబ్బంది వచ్చిన వారిని కాపాడుకుంటన్నాని ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక సీట్లతో విజయకేతనం ఎగరవేయనున్నట్లు ఎర్రబెల్లి ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, జెడ్పిటీసీ మార్గం బిక్షపతి, మండల, పట్టణ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, పులి శ్రీనివాస్, వివిధ గ్రామాల అధ్యక్షులు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (17-03-24)f_times of varha main (13-2).qxd 3/17/2024 6:49 AM Page 8



## ఇసుర్రాయిలో తెలంగాణ నలిగిపోయింది

మొదటి పేజీ తరువాయి)..

లూటీకి పాల్పడితే.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు భూములు, ఇతర ఆస్తుల కైంకర్యానికి దిగుతోందని ఆరోపించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రజల పరిస్థితి ముందు నుయ్యి, వెనక గొయ్యి అన్నట్టు తయారైందన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఓటింగ్ శాతాన్ని రెండింతలు చేశారని.. ఈ ఎన్నికల్లో బీజేపీని రెండంకెల సీట్లలో గెలిపించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం నాగర్‌కర్నూల్‌లో బీజేపీ నిర్వహించిన విజయ సంకల్ప సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. 'నా తెలంగాణ కుటుంబ సభ్యులకు నమస్కారాలు..'అంటూ తెలు గులో ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ చెప్పిన అంశాలు ఆయన మాటల్లోనే..

"ఎన్నికల కమిషన్ లోక్‌సభ ఎన్నికల నగారా మోగిస్తోందని సాయంత్రమే టీవీల్లో చూశా. కానీ దేశ ప్రజలు ఇప్పటికే అబ్‌కీ బార్.. మోదీ సర్కార్.. 400 పార్ (మళ్లీ మోదీ సర్కార్.. ఈసారి 400 సీట్లపైనే..) అని నిర్ణయించుకున్నారు. ఇప్పుడు నాగర్‌కర్నూల్‌లో జన సునామీని.. నిన్న మల్కాజిగిరిలో రోడ్‌షోకు వచ్చిన అద్భుత స్పందనను చూస్తే.. మోదీనే మరోసారి ప్రధాని అని తెలంగాణ చెబుతున్నట్టు ఉంది.

### కాంగ్రెస్ చేసేది మోసాలు, దోపిడీయే..

ఏడు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో మోసాలు, దోపిడీ తప్ప ఏమీ లేవు. గరీబీ హఠావో అని నినాదమిచ్చి మోసానికి, లూటీకి దిగింది. పేదల జీవితాల్లో ఎలాంటి మార్పు తీసుకురాలేదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుంది. 2014లో ఎన్డీయే ప్రభుత్వం పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చాకే దేశంలో మార్పు ప్రారంభమైంది. గత పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటికి వచ్చారు. మార్పు అనేది మోదీ గ్యారంటీగా అమల్లోకి వచ్చింది. ఇప్పుడు మనందరం కలసి తెలంగాణలో కూడా మార్పు తీసుకురావాలి. మోదీ మీ ఓట్లతో గెలిచి కుటుంబ సభ్యులకో, పరివారానికో పదవులు, బ్యాంక్ బ్యాలెన్స్‌లు ఏర్పాటు చేయడు. మొత్తం 140 కోట్ల మంది భారతీయులు మోదీ కుటుంబ సభ్యులే. 23 ఏళ్ల నుంచి సీఎంగా, ప్రధానిగా ప్రజలకు సేవచేసే అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నాను. ఒక్కరోజు కూడా నా కోసం సెలవు తీసుకోలేదు. పేదలకు లబ్ధి చేకూర్చడం కోసం జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు, బీమా, ముద్రా రుణాలు, ఆయుష్మాన్ భారత్ వంటివి తెచ్చాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ప్రక్రియ మొదలైంది. దీనిని పూర్తి చేయడం మోదీ గ్యారంటీ.

### అట్టడుగు వర్గాలను కాంగ్రెస్ అవమానిస్తోంది

కేంద్రప్రభుత్వ పథకాల ద్వారా అత్యధికప్రయోజ నం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, మహిళలు, రైతులకే అందుతోంది. ఇది సామాజిక న్యాయం. ఈ పథకాలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి అవినీతి, కుటుంబ పార్టీలు వ్యతిరేకిస్తూ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను అవమానిస్తోంది. గతంలో అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించేందుకు ప్రయత్నించింది. ఆదివాసీ మహిళ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతి కాకుండా ఓడించాలని చూసింది. ఇప్పుడు తెలంగాణ డిప్యూటీ సీఎంను కింద కూర్చోబెట్టి అవమానించింది. కేసీఆర్ కూడా కొత్త రాజ్యాంగం కావాలంటూ అంబేద్కర్‌ను అవమానించారు. దళితబంధు ఇస్తామని మోసం చేశారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి దగా చేశారు. కాంగ్రెస్ 2జీ స్కామ్‌కు పాల్పడితే.. బీఆర్ఎస్ ఇరిగేషన్ ప్రాజెక్టులో అవినీతికి దిగింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ భూముల కుంభకోణాలకు దిగాయి.."అని ప్రధాని మోదీ ఆరోపించారు. బీజేపీ తరఫున బరి లో ఉన్న పి.భరత్‌ప్రసాద్ (నాగర్‌కర్నూల్), డీకే అరుణ (మహబూబ్‌నగర్), కిషన్‌రెడ్డి (సికింద్రాబాద్) శానంపూడి సైదిరెడ్డి (నల్గొండ)లను వేదికపై నుంచి సభికులకు మోదీ పరిచయం చేశారు. పార్టీ తరఫున ప్రజలకు సేవ బాధ్యతను వారికి అప్పగించానని, వారిని గెలిపించి మద్దతివ్వాలని కోరారు.

### దొంగలు పోతే గజదొంగలు వచ్చారు: కిషన్‌రెడ్డి

రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి, దొంగల పాలన పోవాలనుకుంటే.. గజ దొంగలు అధికారంలోకి వచ్చారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. "గతంలో కాంగ్రెస్ హయాంలో లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఇప్పుడు గ్యారంటీల పేరిట గారడీ చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తోంది. గ్యారంటీలు అమలు చేస్తున్నామని ప్రచారం చేస్తోందే తప్ప క్షేత్రస్థాయిలో అవి పేదలకు ఏమాత్రం అందడం లేదు. గత పదేళ్లు రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుంది. రాష్ట్రంలో సరిపోక ఢిల్లీలో కూడా లిక్కర్ వ్యాపారంలో అవినీతికి పాల్పడ్డారు. తాజా అరెస్టులు, ఇతర పరిణామాలకు బీజేపీని, కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బీఆర్ఎస్ నేతలకు సిగ్గుండాలి.."అని పేర్కొన్నారు. తెలంగాణలో నిజమైన మా ర్పు రావాలంటే రాష్ట్రంలోని మొత్తం 17 సీట్లలో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు.

### 'ఎక్స్'లో నా ప్రసంగాలను తెలుగులో వినండి

"నా ప్రసంగాలను, ఆలోచనలను, నాకు-ప్రజలకు మధ్య సంభాషణలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లేందుకు, ప్రతి పౌరుడు వినేందుకు కృత్రిమ మేధ ద్వారా అందుబాటులో ఉంచాం. ఎక్స్ (ట్విటర్)లో 'నమో ఇన్ తెలుగు'హ్యాండిల్ ద్వారా చూడొచ్చు. ఏఐని ఉపయోగించి నాతో జతకలవొచ్చు. ప్రసంగాలను అంతా వినండి.."అని ప్రధాని మోదీ కోరారు. ఇక తన ప్రసంగాన్ని సీనియర్ జర్నలిస్ట్ రాకా సుధాకర్‌రావు తెలుగులోకి అనువదిస్తుంటాన్ని చూసి.. "ఇంత బాగా ట్రాన్స్‌లేట్ చేస్తున్నారు. పదిరోజులు మీరు నాతో ఉంటే నాకు తెలుగు వచ్చేస్తుంది.."అని నవ్వుతూ పేర్కొన్నారు. తెలంగాణను మళ్లీ నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఐదేళ్లు చాలు. దేశవ్యాప్తంగా బీజేపీని 400 సీట్లలో గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ తమ ఇష్టానుసారం చేయడం సాధ్యం కాదు. అందువల్ల తెలంగాణలోని మొత్తం 17 ఎంపీ సీట్లలో కమలం పువ్వును వికసించేలా చేయండి.

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపనలు





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామంలో చిరుధాన్యాలు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు, గోపనపెల్లి గ్రామంలో శ్రీ దూడేల మల్లన్న దేవాలయ చైర్మన్ గా రాధిక ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వర్ధన్నపేట మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపనలు చేశారు. వర్ధన్నపేట మండల పరిధిలోని చెన్నారంలో రూ.30 లక్షల రూపాయలతో సైన్స్ లాబ్, సీసీ రోడ్లు, ఉప్పరపల్లిలో రూ.5 లక్షల రూపాయలతో సిసి రోడ్లలకు, నల్లబెల్లిలో ప్రభుత్వం పాఠశాలలో రూ.30 లక్షల రూపాయలతో సైన్స్ ల్యాబ్, సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇల్లందలో రూ.20 లక్షల రూపాయలతో, రామారంలో రూ.2 కోట్ల రూపాయలతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ.8 లక్షల 50 వేల రూపాయలతో వంటగది కోసం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎద్దు సత్యనారాయణ, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కవిత అరెస్టు పొలిటికల్ డ్రామా

మొదటి పేజీ తరువాయి)..



రేపు ఎట్లయితదో అనే ఆందోళనలో ఆయన ఉన్నారని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్, బీజేపీ నేత డాక్టర్ లక్ష్మణ్ ఒకే తరహా ప్రకటనలు చేశారనీ, అలాంటి పరిస్థితే వస్తే చూస్తూ ఊరకోబోమని హెచ్చరించారు. ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు బీజేపీతో కలిసి కుట్రలు చేస్తున్నారనీ, అదే జరిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకుంటామని భరోసా ఇస్తున్నారని వివరించారు. "ముఖ్యమంత్రిగా నా పని నేను చేసుకుపోతున్నా ప్రతిపక్షంగా మీరేం చేయాలో చేసుకోండి. బింకాలు, పొంకనాల కోసం మాట్లాడితే నష్టం లేదు. అలాకాకుండా నా కాళ్లలో కట్టెపెట్టి పడగొట్టాలని భావిస్తే, ఆ పరిణామాలు ఏంటో నేనూ చూపిస్తా" అని తీవ్రంగా హెచ్చరించారు.రాష్ట్రంలో పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు. తన భాషపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ "కేసీఆర్ ముఖ్యమంత్రి స్థాయిలో గతంలో తమపార్టీ ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్ రెడ్డిని ఉద్దేశించి ఏం మాట్లాడాడో సోషల్ మీడియాలో పెడతాంచూడండి ఆయన అహంకారం ఇంకా అణగలేదు" అని అన్నారు. బీఆర్ఎస్ అనేది మోడీ ఏర్పాటు చేసుకున్న ఫ్రంటల్ ఆర్గనైజేషన్ అని ఆరోపించారు. ఎలక్టోరల్ బాండ్లపై పూర్తి వివరాలు వచ్చాక కాంగ్రెస్‌పార్టీగా మాట్లాడతామన్నారు. దేశానికి తొలిసారి దళితుడిని రాష్ట్రపతిని చేసింది కాంగ్రెస్ పార్టీనే అనీ, తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు కూడా దళితుడే అని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసిన బంగారు లక్ష్మణ్‌కు మూడేండ్ల పదవీకాలం ఉండగా, లక్ష రూపాయల లంచం కేసు పేరుతో ఏడాదిలోనే పదవిలోంచి తప్పించి, అవమానించారని గుర్తుచేశారు. బంగారు లక్ష్మణ్ కుమార్తె తన వద్దకు వచ్చి ఏం చెప్పిందో తాను ఇక్కడ ప్రస్తావించదలుచు కోలేదనీ, వారి కుటుంబానికి గౌరవం ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వ పాపాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని స్పష్టం చేశారు. సమా వేశంలో మంత్రులు పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.

## ఈడీ కస్టడీకి కవిత



మొదటి పేజీ తరువాయి)..

విచారణ తిరిగి ప్రారంభించారు. సెప్టెంబర్ 15న సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తదుపరి విచారణ వరకూ కవితపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోబోమని ఈడీ హామీ ఇచ్చిందని న్యాయవాది విక్రమ్ చౌదరి గుర్తు చేశారు. కానీ ఆ హామీని ఉల్లంఘించి కవితను అక్రమంగా అరెస్ట్ చేసిందని చెప్పారు. ఇలా సుప్రీంకోర్టులో విచారణలో ఉన్న సమయంలో కవితను అరెస్టు చేయడాన్ని బ్లాక్‌డేగా అభివర్ణించారు. సుప్రీంకోర్టు మహిళలను విచారించే అంశంలో నళిని చిదంబరం వేసిన పిటిషన్‌కు కవిత పిటిషన్‌ను జతచేసి, విచారణకు చేపట్టిందని న్యాయమూర్తికి వివరించారు.

### నిబంధనల మేరకే అరెస్టు చేశాం: ఈడీ

కవితను నిబంధనల మేరకే అరెస్టు చేశామని ఈడీ తరఫు న్యాయవాది జోసెబ్ హుస్సేన్ కోర్టుకు విన్నవించారు. పత్రికల్లో వచ్చిన విషయాలను పరిగణనలోకి తీసుకోవద్దని న్యాయమూర్తిని కోరారు. తర్వాతి 10 రోజుల్లో సమన్లు ఇవ్వబోమని మాత్రమే సెప్టెంబర్ 15న సుప్రీంకోర్టుకు ఈడీ చెప్పిందని.. విచారణ నుంచి మినహాయింపు ఇవ్వలేదని వివరించారు. ఒక ఆర్డర్ అనుకూలంగా ఉంటే దానిని నిరవధిక కాలానికి వర్తింపజేసుకోవద్దని, ఇతరులకు ఇచ్చిన ఉత్తర్వులను, మధ్యంతర ఉత్తర్వులను మొత్తానికి వర్తించుకోవడం సరికాదని స్పష్టం చేశారు. కవితపై తీవ్ర చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదని, కవిత సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి మాత్రమే చేశారని జోసెబ్ వివరించారు.

లిక్కర్ స్కాం కేసులో కవిత పాత్రపై ఆధారాలు ఉన్నాయని, ఆమె నుంచి కీలక అంశాలు రాబట్టేందుకు పది రోజులు ఈడీ కస్టడీకి ఇవ్వాలని కోరారు. ఇరువర్గాల వాదనలను విన్న రౌజ్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి.. సాయంత్రం 4.30 గంటలకు తీర్పు వెలువరించారు. కవితను ఏడు రోజుల పాటు ఈడీ కస్టడీకి అనుమతించారు.

### నా అరెస్టు అక్రమం: కవిత

ఈడీ అదుపులో ఉన్న ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలో కోర్టుకు హాజరయ్యే ముందు మీడియాతో మాట్లాడారు. తనను ఈడీ అధికారులు అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. దీనిపై పోరాటం చేస్తామని చెప్పారు. కాగా కవిత భర్త అనిల్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీలు కేఆర్ సురేశ్‌రెడ్డి, రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్, కవిత పీఏలు రాజేశ్, అశోక్ కౌశిక్ తదితరులు రౌజ్ అవెన్యూ కోర్టుకు వచ్చారు. కోర్టులో జరిగిన వాదనలు విన్నారు.

### కవిత భర్త అనిల్, వ్యక్తిగత సిబ్బందికి ఈడీ నోటీసులు!

కవిత భర్త అనిల్‌కు, ఆమె వ్యక్తిగత సిబ్బంది ముగ్గురికి ఈడీ నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. వారిని సోమవారం ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని పేర్కొన్నట్టు సమాచారం. హైదరాబాద్‌లో సోదాల సందర్భంగా ఈడీ అధికారులు ఈ నలుగురి ఫోన్లను సీజ్ చేశారు కూడా.

## సార్వత్రిక సైరన్..

మొదటి పేజీ తరువాయి)..

### నాలుగో దశలో :

175 స్థానాలున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కాలపరిమితి జూన్ 11న ముగియనుంది. 175 స్థానాల్లో 139 జనరల్ కేటగిరీ, 29 ఎస్‌సి, 7 ఎస్‌టి రిజర్వ్ స్థానాలు ఉన్నాయి. అలాగే 25 లోక్‌సభ స్థానాలకు 20 జనరల్ కేటగిరీ, 4 ఎస్‌సి, 1 ఎస్‌టి రిజర్వ్ స్థానాలు ఉన్నాయి. తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు 17 జనరల్ కేటగిరీ, 3 ఎస్‌సి, 2 ఎస్‌టి రిజర్వ్ స్థానాలు ఉన్నాయి. నాలుగో దశలో ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ, తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. రెండు రాష్ట్రాల్లో మే 13న పోలింగ్ జరగనుంది.

### సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు..

దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లో 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఈ మేరకు సార్వత్రిక ఎన్నికలతో పాటే ఉప ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఏడు విడతల్లో ఆయా రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు జరుగుతాయి. తెలంగాణ కంటోన్మెంట్ స్థానానికి నాలుగో విడతలో మే 13న ఎన్నిక జరగనుంది. ఇక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే.

### మొత్తం ఓటర్లు 96.8 కోట్లు



పురుషులు 49.7 కోట్లు 8 మహిళలు 47.1 కోట్లు
ట్రాన్స్ జండర్స్ 48,044
18-19 ఏండ్ల వయస్సుండి తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువత 1.85 కోట్లు.
20-29 మధ్య వయస్సు గల ఓటర్లు 19.74 కోట్లు
85 ఏండ్లు పైబడిన వృద్ధులు 81,87,9999 మంది
వందేండ్లు పైబడిన వృద్ధులు 2,18,442 మంది
వికలాంగులు 88,35,449 మంది.
అందులో 52,65,076 మంది పురుషులు, 8 35,69,933 మంది మహిళలు, 440 ట్రాన్స్ జండర్స్

## ధరణి స్పెషల్ డ్రైవ్‌కు బ్రేక్

### ఇ డ్రైవ్‌ను ఆపాలని ప్రభుత్వం ఆదేశం

### ఎన్నికల పూర్తి అయ్యేవరకు నిలిపివేత.. ఎన్నికల విధులకు సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ధరణి స్పెషల్ డ్రైవ్‌కు ఎన్నికల బ్రేక్ పడిం ది. దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అధికారులు ఈ డ్రైవ్‌ను ఆపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా అన్ని జి ల్లాల కలెక్టర్‌లకు రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మళ్లీ ఆదేశాలు ఇచ్చే వరకు ఈ స్పెషల్‌డ్రైవ్‌ను ఆ పాలని ఆయన ఆదేశాలిచ్చారు. ధరణిలో పెండింగ్‌లో ఉన్న రైతుల భూమి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ పెట్టింది. ఈ మేరకు ధరణిపై ఏర్పాటైన అద్యయన కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ధరణి సమస్య ఒక కొలిక్కి రావడానికి చాలా సమయం పడుతుందని, ఈ లోగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరింది. ధరణి కమి టీ చేసిన ఈ సూచనకు స్పందించిన సిఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూశాఖ మం త్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అధికారులతో సమావేశమై స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066